RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 22 అక్టోబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:119



# పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం ,భరోసా

అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది

పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వార్తా 3 లో

# ‘తేమ’ పేరిట కోత విధిస్తే సహించం

## పత్తి కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ

## మద్దతు ధర పెంపుపై పార్లమెంటులో రాహుల్‌తో కలిసి పోరాటం

## గోల్ తండాలో సీసీఐ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. తేమ శాతం పేరుతోగానీ తరుగు పేరిట గానీ రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టి మద్దతు ధరలో కోత విధిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులను మిల్లు యజమానులను హెచ్చరించారు తిరుమలాయ పాలెం మండలం గోల్ తండా గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ప్రస్తుత వానాకాలం సీజన్ 2025లో పాలేరు నియోజకవర్గంలో ప్రారంభమైన మొట్టమొదటి సీసీఐ కేంద్రం ఇదేనని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

**మద్దతు ధర పెంపుపై పార్లమెంటులో పోరాటం**

ప్రస్తుత సీజన్‌లో అతి భారీ వర్షాల కారణంగా దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టపోయారని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రకటించిన ప్రస్తుత మద్దతు ధర రైతులకు ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదని ఉద్ఘాటించారు. అందుకే, పత్తి ధరను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ విషయంపై రాబోయే పార్లమెంటు సెషన్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ, పత్తికి మద్దతు ధర పెంపుపై తప్పకుండా చర్చను లేవదీసి, రైతులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**అన్యాయం జరిగితే కఠిన చర్యలే**

రైతులు తమ పత్తిని ఎలాంటి ఆందోళన లేకుండా అమ్ముకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు. ప్రతి సీసీఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను, ముఖ్యంగా తేమ శాతం విషయంలో రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. రైతులకు అన్యాయం చేయాలని చూసే వారిపై ఈ కమిటీ తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని, రైతుల పొలాల వద్దకే వెళ్లి తేమ శాతాన్ని పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటి వద్దే ఆన్ లైన్‌లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బి. రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రియాజ్ ఎన్‌కౌంటర్‌ను సుమోటోగా స్వీకరించిన మానవ హక్కుల కమిషన్... డీజీపీకి నోటీసులు




నిజామాబాద్ కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌ను తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా స్వీకరించింది. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి నివేదికను సమర్పించాలని డీజీపీకీ ఆదేశాలు జారీ చేసింది. నిజామాబాద్‌లో జరిగిన సంఘటన గురించి వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలను మానవ హక్కుల కమిషన్ పరిగణనలోకి తీసుకుంది.నిందితుడు రియాజ్ సాయుధ రిజర్వ్ కానిస్టేబుల్ సర్వీస్ ఆయుధాన్ని లాక్కుని పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ తర్వాత పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారని, ఫలితంగా అతను మరణించాడని పోలీసులు చెబుతున్నారు. ఆత్మరక్షణ కోసం జరిగిన కాల్పుల్లో నిందితుడు రియాజ్ మృతి చెందినట్లు డీజీపీ కూడా ప్రకటించారు.రియాజ్ ఎన్‌కౌంటర్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద జీవించే హక్కుకు సంబంధించిన ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని ఈ సందర్భంగా మానవ హక్కుల కమిషన్ పేర్కొంది. నవంబర్ 24వ తేదీ లోగా ఈ సంఘటనకు దారి తీసిన పరిస్థితులను, కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదికను అందజేయాలని డీజీపీని ఆదేశించింది.అక్టోబర్ 17న నిజామాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను రౌడీషీటర్ రియాజ్ పొడిచి చంపాడు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న రియాజ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళుతుండగా రియాజ్ కత్తితో దాడి చేశాడు. కానిస్టేబుల్ ప్రమోద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ క్రమంలో రియాజ్‌ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. గాయపడిన రియాజ్‌ను పోలీసులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఓ కానిస్టేబుల్ నుంచి గన్ లాక్కుని పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో రియాజ్ మరణించాడు

# రహిమత్ నగర్ డివిజన్‌లో నవీన్ యాదవ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో పాదయాత్ర





**జూబ్లీహిల్స్ ( ప్రజా బలం ప్రతినిధి ) అక్టోబర్ 21** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహిమత్ నగర్ డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్‌లో నేడు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ .కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి . సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్..భవానీ శంకర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్తీ ప్రజలతో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహిమత్ నగర్ ప్రాంతంలో రూ. 3 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేశాము. మొత్తంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ. 150 కోట్లతో వివిధ రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ నీటి సరఫరా వంటి ప్రజావసర సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నాయి” అని పేర్కొన్నారు..అలాగే ఆయన ప్రజలను ఉద్దేశించి..“ప్రజల అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న యువ నాయకుడు నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించి, కాంగ్రెస్ పార్టీకి బలాన్నివ్వండి. చేతి గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి మద్దతివ్వండి” అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.. మహిళలు..కార్యకర్తలు.. అభిమానులు... పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పరిపాలన కేంద్రంగా ఉండాల్సిన సచివాలయం కాంగ్రెస్ పాలనలో ధర్నాచౌక్ లా మారింది.

## -మాజీ మంత్రి హరీష్ రావు



పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మొన్న చిన్న కాంట్రాక్టర్లు సచివాలయం లోపల ధర్నా చేస్తే..
బిల్లులు చెల్లించాలంటూ ప్రభుత్వ అద్దె వాహన యజమానులు సచివాలయం ఎదుట ఆందోళన చేసిన దుస్థితి.
కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ పాలనకు నిదర్శనం ఇది.
కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, చిన్న కాంట్రాక్టర్లు, చిరు ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులు, జీతాలు నెలల తరబడి పెండింగ్ లో పెట్టడం శోచనీయం.
వాహన అద్దె బిల్లులు హైదరాబాద్ లో 10 నెలలుగా, జిల్లాల్లో 2 సంవత్సరాలుగా పెండింగ్ లో పెట్టడం అన్యాయం.
కమీషన్లు ఇవ్వడం లేదని అద్దె వాహనాల బిల్లులు చెల్లించడం లేదా?
యజమానుల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అద్దె వాహనాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

ప్రజాబలం

22 అక్టోబర్ 2025 బుధవారం

# బ్రహ్మోస్ దబిడిదిబిడే

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత శక్తి ప్రపంచానికి తెలిసింది. ఇదే సమయంలో మిత్రులు ఎవరో.. శత్రువులు ఎవరో భారత్‌కు అర్థమైంది. మన చుట్టూనే శత్రువులు ఉన్నారని గుర్తించిన భారత్.. ఆయుధాల తయారీపై దృష్టి పెట్టింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సరికొత్త టెక్నాలజీతో ఆయుధాలు రూపొందిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో కీలకపాత్ర పోసించిన బ్రహ్మోస్ క్షిపణిని మరింత శక్తివంతంగా మారుతోంది. శబ్ద వేగాన్ని మించిపోయే బలమైన సూపర్‌సోనిక్ మిసైల్ ఇది. శత్రు శిబిరాలను క్షణాల్లో ధ్వంసం చేసే దీనిది ప్రత్యేకత. ఇప్పుడు భారత రక్షణ శాస్త్రవేత్తలు దాని దూరప్రయాణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశలో ముందుకెళ్తున్నారు.ప్రస్తుతం ఉన్న 450 కిలోమీటర్ల పరిధిని 800 కిలోమీటర్లకు విస్తరించేందుకు పరీక్షలు జరుగుతున్నాయి. కొత్త వేరియంట్‌ను 2027 నాటికి సైనిక వినియోగంలోకి తెచ్చేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. దాదాపు అన్ని హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్లు పూర్తయి, ఇప్పుడు ఎలక్ట్రానిక్ నావిగేషన్ సిస్టమ్ పరీక్షల దశలో ఉంది. ఈ పరీక్షలు విజయవంతమైతే, బ్రహ్మోస్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన ఎయిర్?టు?సర్ఫేస్ ఆయుధాలలో ఒకటిగా మరింత స్థానం సంపాదిస్తుంది.సముద్ర ఆధారిత బ్రహ్మోస్ వెర్షన్‌తో మొదట ఈ సాంకేతిక రూపాంతరం మొదలుకానుంది. నౌకాదళానికి ఉపయోగించే ఫైర్ కంట్రోల్ సిస్టమ్, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ఆధారంగా రేంజ్ పెంపు సాధ్యమవుతుందని రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆర్మీ వేరియంట్‌ను తరువాత, చివరగా వాయుసేనకు అనువైన మోడల్‌ను అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఇదే సమయానికి ఆయుధ మోడ్యూల్‌లో పెద్దగా మార్పులు చేయకుండా సామర్థ్యం పెంపు సాధనమే ప్రధాన లక్ష్యంగా ఉంది.ఇక గగనతలంలో భవిష్యత్ యుద్ధానికి సిద్ధమవుతూ, "అస్త్ర" సిరీస్ క్షిపణుల శక్తివృద్ధి వేగంగా సాగుతోంది. అస్త్ర మార్క్?2 పనితీరును 160 నుంచి?280 కిలోమీటర్ల దూరం వరకు విస్తరించనున్నారు. కొత్త రామ్‌జెట్ ఇంజిన్‌తో నిర్మితమవుతున్న అస్త్ర మార్క్?3 350 కిలోమీటర్ల రేంజ్ కలిగి ఉండనుంది. ఈ క్షిపణులు బియాండ్ విజువల్ రేంజ్ యుద్ధ పరిస్థితుల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. భారత వాయుసేన, సుఖోయ్?30 ఎంకేఐ, తేజస్ యుద్ధవిమానాల్లో వీటిని అమర్చే ప్రణాళికలో ఉంది.ఈ కొత్త పరిణామాలతో భారత్‌కి విదేశీ దిగుమతులపై ఆధారపడే అవసరం తగ్గనుంది. రష్యా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌ల వంటి దేశాల నుంచి బీవీఆర్ ఆయుధాల దిగుమతి తగ్గి, స్వదేశీ అభివృద్ధికి బలం చేకూరుతుంది. దీని వల్ల భారత్ 'రక్షణాత్మక స్వయం సమృద్ధి' దిశగా మరొక అడుగు ముందుకేసినట్లవుతుంది.ఈ మధ్య అమెరికా అండ చూసుకొని పాకిస్తాన్ రెచ్చిపోతుంది. పాకిస్తాన్ దేశంలో విస్తారమైన వనరులను అమెరికా కంపెనీలకు కట్టబెట్టడం ఇటీవల విజయవంతంగా పూర్తయింది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఆ సమయంలో పాకిస్తాన్ దేశంలో లభ్యమవుతున్న అరుదైన వనరులను తవ్వే బాధ్యత అమెరికా కంపెనీలకు అప్పగిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అందువల్లే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనతో లంచ్ చేశారు. శ్వేత సౌధంలో ఏకాంతంగా మాట్లాడారు. ఆ తర్వాత పాకిస్తాన్ దేశాన్ని గొప్పగా కీర్తించారు. అమెరికా కంపెనీలు పాకిస్తాన్ దేశంలో అడుగుపెడితే చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే సామ్రాజ్యవాదానికి అమెరికా బలమైన ఉదాహరణ. అటువంటి అమెరికా పాకిస్తాన్లో అడుగుపెడితే.. ఏ ఒక్క సహజ వనరును కూడా వదిలిపెట్టకుండా తవ్వుకొని తీసుకెళ్తుంది. ఇంత బిచ్చం మొహం మీద వేసినట్టు.. పాకిస్తాన్ చేతిలో చిల్లర వేస్తుంది.అమెరికా కంపెనీలు వస్తుండడం.. ట్రంప్ నుంచి బలమైన వర్తమానం అందడంతో పాకిస్తాన్ ఆనందానికి అవధులు లేవు. అందువల్లే మనతో యుద్ధం చేస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. న్యూక్లియర్ బాంబులు ఉన్నాయని.. తమను రెచ్చగొడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరిస్తోంది. అంతేకాదు సింధు నది మీద భారత్ కడుతున్న ప్రాజెక్టులను నేలమట్టం చేస్తామని వార్నింగులు కూడా ఇస్తోంది.. వీటికి సరైన స్థాయిలోనే భారత్ బదులు చెప్పింది. తిక్క తిక్క వేషాలు వేస్తే తోకలు కత్తరిస్తామని హెచ్చరించి. ఇంకోసారి ఇలాంటి లేకి మాటలు మాట్లాడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని గట్టి స్వరంతోనే కౌంటర్ ఇచ్చింది. అయితే ఇప్పుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాకిస్తాన్ కు మరోసారి గట్టి హెచ్చరికలు పంపారు. ఈసారి ఏకంగా భస్మీ పటలం చేస్తామని డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో రూపొందించిన తొలి విడత బ్రహ్మోస్ మిసైల్స్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్లోని ప్రతి అంగుళం మా బ్రహ్మోస్ మిసైల్స్ రేంజ్ లోనే ఉంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా బ్రహ్మోస్ రేంజ్ ఏమిటో ప్రపంచానికి తెలిసింది. ఆపరేషన్ సిందూర్ అనేది ట్రైలర్ మాత్రమే. దానిద్వారా మన శత్రువుకు సత్తా ఏమిటో చూపించాం. పాకిస్తాన్ దేశానికి జన్మనివ్వగలిగిన ఇండియా.. అవసరమైతే ఏమైనా చేస్తున్నారని నిరూపించింది. అందువల్లే పాకిస్తాన్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉంటే మంచిది. అనవసరంగా మా దేశాన్ని గెలికితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని" కేంద్ర రక్షణ శాఖ మంత్రి హెచ్చరించారు.కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేసిన హెచ్చరికల నేపథ్యంలో పాకిస్తాన్ దేశానికి మరో షాక్ తప్పదా అనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే పాకిస్తాన్ దేశం ఇప్పటికే అంతర్యుద్ధంతో ఇబ్బంది పడుతోంది. ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ దేశానికి చుక్కలు చూపిస్తోంది.

# జాతీయ ఆహార భద్రతా పథకం లో మేలైన పప్పుదినుసుల వంగడాల విత్తనం పంపిణీ చేసిన మంత్రి తుమ్మల.

*మంగళవారం నాడు రైతు నేస్తం కార్యక్రమం సందర్భంగా జాతీయ ఆహార భద్రతా పథకం లో మేలైన పప్పుదినుసుల వంగడాల విత్తనం పంపిణీ చేసిన మంత్రి తుమ్మల.*

*ఒక్కొక్క పథకాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని చెప్పిన మాట దిశగా గతవారం జాతీయ నూనె గింజల మిషన్ ఆరంభం - మంత్రి తుమ్మల*

*ఇప్పటికే వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్న - మంత్రి తుమ్మల*

*గత సీజన్ లో జిల్లాకు ఎంపిక చేసిన ఒక మండలంలో 1,39,000 మట్టి నమూనాలు సేకరించి, వాటి విశ్లేషణ పూర్తి చేసి ఫలితాలు రైతులకు అందచేయడానికి ఏర్పాట్లు చేయాలని, త్వరలో ఇంకో 1,70,000 మట్టి నమూనా ఫలితాలు అందుతాయన్న - మంత్రి తుమ్మల*

*నేచురల్ ఫార్మింగ్ కు అత్యంత ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం - మంత్రి తుమ్మల*

*ఇప్పటికే క్లస్టర్ల గుర్తింపు మరియు శిక్షణ పూర్తి - మంత్రి తుమ్మల*

*ఈ రోజు నుంచి ప్రారంభంకానున్న సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు - మంత్రి తుమ్మల*

*317 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేసిన సీసీఐ - మంత్రి తుమ్మల*

*రేపు ఖమ్మం జిల్లా మరియు 24న నల్గొండ జిల్లా లో ప్రారంభం కానున్న పత్తి కొనుగోలు కేంద్రాలు - మంత్రి తుమ్మల*

*ఇతర జిల్లాల్లో కూడా వెంటనే సీసీఐ కేంద్రాలను ప్రారంభించాలి అని ఆదేశించిన - మంత్రి తుమ్మల*

*రైతుల సమస్యల పరిష్కారం కోసం టోల్-ఫ్రీ నంబర్ 1800 599 5779 ఏర్పాటు, ఈ టోల్ ఫ్రీ నంబర్ ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు రైతులకు అందుబాటులో ఉంటుంది - మంత్రి తుమ్మల*




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్: మంగళవారం సెక్రటేరియట్ లో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు జాతీయ ఆహార భద్రతా పథకం కింద నాణ్యమైన పప్పుదినుసుల వంగడాలను, పొద్దుతిరుగుడు, కుసుమ వంగడాలను సబ్సిడీ మీద రైతులకు అందచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర వాటాలతో అమలు అయ్యే పథకాలన్నింటినీ ఒక్కొక్కటిగా పునరుద్ధరిస్తూ, గరిష్ట స్థాయిలో రైతుల ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ మరియు ఉద్యాన శాఖలు చర్యలు చేపట్టాయని గౌరవ వ్యవసాయశాఖ మంత్రివర్యులు తెలియజేశారు.

గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో రాష్ట్ర రైతాంగం గత పదేళ్లలో దాదాపు 3000 కోట్ల మేర నష్టపోయిందని, కేంద్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్రానికి కేటాయించిన అట్టి నిధులను తిరిగి అవే రాష్ట్రాలకు తరువాత కేటాయిస్తే కనీసం రాష్ట్రాల ప్రాథమిక హక్కులను, అట్టి రాష్ట్రాల రైతలు ప్రయోజనాలను కాపాడే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించినట్లు ఉండేదని, కానీ అలా చేయకపోవడంతో అప్పటి ప్రభుత్వ రాజకీయ దురుద్దేశాలకు రైతులు నష్టపోయాయరని గుర్తుచేశారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాత్రం కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో వాడుకోవాలని, దానికి తగ్గ రాష్ట్రవాటా నిధులు విడుదల చేసి మన రాష్ట్ర రైతులకు ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి తుమ్మల తెలిపారు.

రైతుల ప్రయోజనాలే ప్రజా ప్రభుత్వానికి పరమావధి అని తెలిపారు. దానికి తగ్గట్లు ఆర్థిక వెసులుబాటు రాగానే ఒక్కొక్క పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో వరితో పాటు పప్పుదినుసులు, నూనె గింజల సాగును కూడా పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా ఈ యాసంగిలో 2.68 కోట్ల సబ్సిడీతో 49,397 ఎకరాలకు సరిపడా 5825 క్వింటాళ్ల శనగ విత్తనాలు 14 జిల్లాలలో పంపిణీకి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు.

గతవారం పంపిణీ చేసిన వేరుశనగతో పాటు, పొద్దుతిరుగుడు (83.78 క్వింటాళ్ల %అశ్రీష్టుఅ ˉవఎష్ట్ర-ంబఅష్ట్ర%-1) హైబ్రిడ్ విత్తనాలను 74 క్వింటాల్ల కుసుమ విత్తనాలకు 45.41 లక్షల మొత్తాన్ని వినియోగించి సరఫరా చేయుటకు నిశ్చయించడమైనదని మంత్రి తెలిపారు.

2025-26 లో 48.54 కోట్లతో జాతీయ ఆహార భద్రత పథకాన్ని అమలు చేస్తున్నామని, విత్తనాలతో పాటు ప్రదర్శన క్షేత్రాలు, విత్తనోత్పత్తి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు గౌరవ మంత్రి తెలియజేశారు.

రైతువేదికల వద్ద రైతులని సమీకరించి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలు, మరియు రైతులకు లబ్ది కలిగించే పూర్తి సమాచారాన్ని పక్కాగా అందించాల్సిన బాధ్యత %ణూూ, ూూ, ూజుూ% లు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన శాస్త్రవేతలను, వ్యవసాయ నిపుణలను ఆహ్వానించి రైతులకు వ్యవసాయ ఉత్తపతులకు మరియు మార్కెటింగ్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమానికి సంబంధించిన ముందస్తూ సమాచారం రైతులకు అందివ్వాలి అన్నారు. తదుపరి రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక లలో రైతులను పూర్తి స్థాయి లో హాజరయ్యే విదంగా తగిన చర్యలు తీసుకోవాలని అడికారులను ఆదేశించారు .

పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం:

నేటి నుంచి పత్తి కొనుగోలు ప్రారంభం అయినట్టు మంత్రి తుమ్మల తెలియజేశారు. మొత్తం 317 జిన్నింగ్ మిల్లులను సీసీఐ వారు నోటిఫై చేశారని అన్నారు.

సీసీఐ వారు తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 21,07,272 మంది రైతులు రిజిస్టర్ చేసుకున్నారని, దీంతో వారు అనుకూలమైన సమయం చూసుకొని వారి పంటను అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా మంత్రిగారి విజప్తి మేరకు రైతులు తమ ఫోన్ నెంబర్ ను అప్ డేట్ చేసుకునే వెసులుబాటును తెలంగాణ రాష్ట్రం లో సీసీఐ కల్పించింది. దీంతో రైతుల మొబైల్ నెంబర్ అప్ డేట్ చేసేందుకు వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ యాప్ లాగిన్ లో ప్రత్యేక ఆప్షన్ ను అందుబాటులోకి తెచ్చిందని, తమ పరిధిలోని ఏ.ఈ.ఓ సంప్రదించి మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవచ్చని, దీని ద్వారా మరసటి రోజు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు అని మంత్రిగారు తెలిపారు. రైతుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-5779 ను ఏర్పాటు చేసినట్టు, దీని ద్వారా తమ సందేహాలు లేదా ఫిర్యాదులను నివృత్తి చేసుకోవచ్చని మంత్రిగారు తెలిపారు. 24 గంటలలో వారి ఫిర్యాదులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ హెల్ప్ లైన్ నెంబర్లు ఉ: 07.00 గంటల నుండి రాత్రి 09.00 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఏఈఓ, సెక్రటరీ, సీసీఐ ప్రతినిధి, పోలీస్ అధికారి, రైతు ప్రతినిధితో కూడిన ఒక ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్టు, ఈ బృందాలు జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా పర్యవేక్షిస్తాయని మంత్రి గారు అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ పంటను నిర్దిష్ట తేమ శాతం మరియు FAQ ప్రమాణాలతో తెచ్చే విధంగా రైతులకు సూచించాలి అని అలాగే వర్షాల నేపథ్యంలో రైతులు తాము తెచ్చిన పంటలు తడవకుండా తగు చర్యలు తీసుకోవాలి అని, కావలసిన మోతాదులో టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలని మంత్రి గారు మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

మొక్కజొన్న కొనుగోలు ప్రారంభం:

మద్ధతు ధర ప్రకటించి మొక్కజొన్న పంటను కేంద్రం కొనకుండా వదిలేసిందని మంత్రిగారు కేంద్ర ప్రభుత్వన్ని విమర్శించారు. కాని రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంటను ఇప్పటికే కొనుగోలు చేస్తుందని మంత్రిగారు పేర్కొన్నారు. రాష్ట్రంలో 6,24,000 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగయినట్టు, ఎకరానికి 18.50 క్వింటాళ్ల చొప్పున మొత్తం 11,55,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నట్టు అంచనా వేయడం జరిగిందన్నారు.

ఈ మొక్కజొన్న కొనుగోళ్ల కోసం 204 సెంటర్లు ప్రతిపాదించగా, ఇందులో 100 సెంటర్లు ప్రారంభమయినట్టు, ఇందులో 30 సెంటర్ల ద్వారా 220 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేసినట్టు మంత్రిగారు వివరించారు. మిగతా సెంటర్లను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రిగారు అన్నారు.

# ఆనందోత్సవాల్లో దీపావళి పండుగ జరుపుకున్న నియోజకవర్గ ప్రజలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ నియోజకవర్గం లోని వివిధ మండల గ్రామాలలో, దీపావళి పండుగను పురస్కరించుకొని, ప్రజలు తమ ఆనందోత్సవాలతో, బాణసంచా కాలుస్తూ, అదేవిధంగా లక్ష్మీ పూజలు చేస్తూ, ఎంతో సంతోషంగా సంబరాలతో ఈ యొక్క దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు, ఈ దీపావళి పండుగ జరుపుకోవడానికి గల కారణాలు, మన హిందూ పురాణాల ప్రకారం,, సిద్ధార్థుడు బుద్ధుడు అయిన తర్వాత తన సొంత గ్రామానికి ఇంటికి వెళ్లిన రోజు కార్తీక పౌర్ణమి రోజు, జ్ఞానాన్ని వెలుగును ప్రసాదించే వ్యక్తి వస్తున్నాడని, తన సొంత రాజ్య ప్రజలు దీపాలు పెట్టి స్వాగతం పలికిన రోజు, అందుకే ఈరోజు మనము ఈ యొక్క దీపావళి పండుగను జరుపుకొని, ఆనందోత్సవాలతో, బాణసంచా కాలుస్తూ, ఎంతో సంతోషాలతో ఆనందోత్సవాలతో, ఈ యొక్క దీపావళి పండుగను జరుపుకుంటారూ.

# పోలీస్" అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా...

అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది

పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడు.

ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారు.

విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం.

ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న"పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (%ూశీశ్రీఱఛవ ఖీశ్రీఱస్త్ర ఋaఎ%)"గా ఘనంగా నిర్వహించుకుంటున్నాం.

ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నా.

పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21కి మహోన్నత చరిత్ర ఉంది.

దేశం కోసం ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎందరో పోలీసులు ప్రాణ త్యాగం చేశారు.

వారందరికీ పేరు పేరునా హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారు.

గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం చెందారు.

అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారు.

మూడు రోజుల కింద నిజామాబాద్ లో సిసిఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు.

భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.

ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీ తో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం.

వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా

పోలీస్ వెల్ఫేర్ నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం.

29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించాం.

తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణం.

ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది.

అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది.

ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం.

ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నా.

తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు.

నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది.

తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం.

ఇందుకోసం పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛతోపాటు విస్తృత అధికారాలు ఇచ్చాం.

డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం.

ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది.

సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.

మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి.

టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్.

సాంకేతికత వినియోగంలో తెలంగాణ పోలీసులు అందరికంటే ముందంజలో ఉండటం మనకు గర్వకారణం.

సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం.

ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది.

సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోంది.

తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి.

కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది.

మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసు.

అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోయి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచిస్తున్నాను.

ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో పని చేసిన అధికారుల కృషిని మా ప్రభుత్వం గుర్తించింది.

పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది.

తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం.

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే.

రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోంది.

పోలీసు ఉద్యోగమంటే కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే.

ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, %ఎఞూ% రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తుంటారు.

ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది.

అందుకే మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపట్టింది.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసింది.

రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం.

సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం.

విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం.

మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.

తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.

మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు.

సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం.

అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించాం.

ఇందులో 50 శాతం సీట్లు పోలీస్ సిబ్బంది పిల్లలకు, మిగతా 50 శాతంసాధారణ పౌరుల పిల్లలకు కేటాయించాం.

ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం.

పోలీస్ శాఖ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుంది.

పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను.

పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు.

ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి.కాబట్టి పోలీసులు తమ వృత్తి నిర్వహణలో వీటిని పాటించడానికి ప్రయత్నించాలి.

ప్రజల సమస్యల పరిష్కారం, నేరాల నిరోధం, పోలీస్ శాఖపై నమ్మకం పెంచేలా మీ బాధ్యతలు ఉండాలి.

సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్ ను అనుసరించాలి.

ఎక్కడైతే శాంతి నెలకొని ఉంటుందో అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుంది. సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసుల పాత్ర కీలకమైంది.

ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం.

ఈ విషయంలో మా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ పోలీసు శాఖ మా అందరిలో స్ఫూర్తి నింపుతోంది.

సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి. 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి.సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేని. ఈ పోలీసు 'ఫ్లాగ్ డే' సందర్భంగా వారి ఆత్మలకు శాంతి కలగాలని మా ప్రభుత్వం తరఫున మరోసారి హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది.

## పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం

విజయవాడ, అక్టోబరు 21, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం ఉందంటున్నారు. పవన్ కల్యాణ్ పదే పదే పదిహేనేళ్ల పాటు కూటమి కలసి ఉంటుందని చెబుతూ వస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ పెట్టే షరతులు కూడా మారతాయంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే పవన్ కల్యాణ్ గౌరవంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టే విధంగా మాట్లాడినా మిత్రధర్మం కోసం పవన్ కల్యాణ్ సహిస్తూ కూటమి విచ్ఛిన్నం కాకపోవడానికి తానే కారణమని గట్టిగా చెప్పదలచుకున్నారు. ఇప్పటి వరకూ మిత్రపక్షాల్లో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే జనసేన పై కొంత నోరు జారారుఅదేసమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం చాలా వరకూ సంయమనం పాటిస్తూ వస్తున్నారు. అందుకు దూరాలోచన కారణమన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించిన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు. కీలకమైన పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖ వంటివాటిని ఏరికోరి తీసుకున్నారు. అంతేకాదు కొన్ని విషయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కూడా మంత్రి మండలి సమావేశాల్లో ప్రశ్నిస్తున్నారు. గతంలో అమరావతి రాజధాని రైతుల నుంచి అదనపు భూముల విషయంలో అభ్యంతరాలు తెలపడంతో పాటు ఇటీవల లూలూ సంస్థ పెట్టిన షరతులను కూడా ప్రశ్నించి తాను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తానని సిగ్నల్స్ అధికార టీడీపీకి ఇవ్వగలిగారు.మరోవైపు 2024 ఎన్నికల వరకూ ఆయన ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాలేదు. దీంతో అనుభవం లేకపోవడంతో సీట్ల పంపకంలో గాని, చివరకు మంత్రి పదవుల విషయంలోగాని ఒకింత రాజీ పడ్డారు. తాను తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకున్నానని ఆయనకు తెలుసు. జనసైనికులకే కాదు తన అభిమానులకు కూడా అది నచ్చదని తెలిసినా చంద్రబాబు అనుభవానికి పెద్దపీట వేయాలని సహకరించారు. ఇకపై అలా ఉండదంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిగా ఎటూ వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల అనుభవం ఉంటుంది. అందుకే వచ్చే ఎన్నికల్లో షరతులు ఉంటాయన్నది జనసైనికుల నుంచి వినిపిస్తున్నమాట. అలాగే సీట్ల విషయంలోనూ రాజీ ఉండదన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతుంది. తనకు కూటమి కలసి ఉండటం ఎంత అవసరమో టీడీపీకి అంతకంటే ఎక్కువ అవసరం కావడంతో ఈరోజు షరతులు వర్తిస్తాయని జనసైనికులు బాహాటంగానే చెబుతున్నారు.

## యాక్టివ్ అయిన కేడర్

విజయవాడ, అక్టోబరు 21, వైసీపీ అధినేత జగన్ పార్టీకి కేవలం పదహారు నెలల్లోనూ ఆంధ్రప్రదేశ్ లో కొంత ఊపు కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు అంచనా వేసుకుంటున్నారు. అందుకే ఇన్నాళ్లు బయటకు రాని వారు కూడా ఇప్పుడు వైసీపీకి వచ్చే క్రేజ్ ను చూసి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. ఇప్పటి వరకూ వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం వస్తుందో రాదో అన్న అనుమానంతో ఇంటి గడప దాటని నేతలు కూడా నేడు బయటకు వచ్చి అధికార పార్టీ పై విమర్శలు చేస్తున్నారు. జనం నాడి కొంత తెలియడంతో వారి మనసులు కూడా మారాయంటున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన పదిహేను నెలల నుంచి కనిపించని నేతలు నేడు బయటకు రావడంతో పాటు వైసీపీ ఇచ్చిన కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు.అదే సమయంలో మీడియా సమావేశాలు కూడా పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ గుడివాడ అమర్ నాథ్, పేర్ని నాని, జోగి రమేష్, ఆర్కే రోజా, విడదల రజనీ, బొత్స సత్యనారాయణ వంటి నేతలు మాత్రమే మీడియాలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి ముందుండే వారు. కానీ దూరంగా ఉండే ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు కూడా బయటకు వస్తున్నారంటే పార్టీకి కొంత హైప్ కనపడుతుందన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది. కేవలం పదహారు నెలల్లోనే వైసీపీ నేతలు ఇంత యాక్టివ్ అయితే రానున్న కాలంలో మరింతగా బయటకు వచ్చి ప్రజల్లోకి వెళతారన్న అంచనాలో కేంద్ర పార్టీ కార్యాలయం కూడా ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా జగన్ పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన రావడంతో పాటు క్యాడర్ కూడా భయం లేకుండా వచ్చి పాల్గొనడంతో ఈ మార్పునకు కారణమని అంటున్నారు. అనేక అంశాలు వైసీపీకి ప్లస్ గా మారాయన్న లెక్కలు వేసుకుంటున్నారు.

ప్రధానంగా గుంటూరు మిర్చి రైతులు, పొదిలి పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో చిత్తూరు మామిడి రైతుల కోసం వెళ్లిన పర్యటనతో పాటు పల్నాడు పర్యటన, తాజాగా ఉత్తరాంధ్ర పర్యటన కూడా సక్సెస్ కావడంతో ఒక్కొక్కరుగా నేతలు బయటకు వస్తున్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ అంశంతో పాటు కల్తీ మద్యం ఘటన కూడా తమకు అనుకూలంగా మారుతుందని అంచనా వేసుకుని మరీ నేతలు బయటకు వస్తున్నారని వైసీపీ కీలక నేత ఒకరు చెప్పారు. మొత్తం మీద రానున్న రోజుల్లో వైసీపీ నేతలు ఇక జనం బాట పట్టే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా మొబైల్ టెస్టింగ్ కిట్స్

కాకినాడ, అక్టోబరు 21 పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు ఠక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్దతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్ధానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూపించలేని పరస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి.. కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి..ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూఢీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్‌ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న పోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి. వెంటనే అది అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం అని అర్ధం క్లియర్‌కట్‌గా అర్ధం అవుతుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 700 కిట్లు, 33 మంది అదనపు సిబ్బందిని విశాఖపట్నం లో 3 చెక్ పోస్ట్ ల దగ్గర నియమించారు. అలాగే కాకినాడ లో కూడా సుమారు 700 కిట్లు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలుస్తోంది.. దీంతో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను చాలా సులభంగా గుర్తించి కట్టడి చేయడానికి వీలుంటుందని అధికారులు చెబుతున్నారు. పీడీఎస్ బియ్యంలో పోషక విలువలు పెంచేవిధంగా ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం కలపడం ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రక్తహీనత, పోషకాహార లోపం సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించింది. వీటివల్ల ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 లాంటిముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి.. ఈ ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రతీ క్వింటాల్ సాధారణ బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ రైస్ కర్నల్స్ కలుపుతున్నారు. 100 కిలోల బియ్యంలో అంటే ఒక శాతం వంతు ఫోర్టిఫైడ్ బియ్యం ఉంటుంది..

## రిటైర్డ్ ఉద్యోగుల బలవన్మరణాలను ఆపాలి




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజాబలం)** ఖమ్మం రిటైర్డ్ ఉద్యోగుల బలవన్మరణాలను ఆపాలని రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కుకు రక్షణ కావాలని రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని హైకోర్టు తీర్పులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మరణించిన పెన్షనర్ల కుటుంబాలకు సానుభూతిగా ఈనెల 22 అనగా బుధవారం సాయంత్రం 6 గంటలకు పెన్షనర్స్ భవన్ నుండి జిల్లా పరిషత్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్దకు జరిగి కొవ్వొత్తుల ర్యాలీలో రిటైర్డ్ ఉద్యోగ మిత్రులంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# వేగవంతంగా బిల్డింగ్, లేఔట్ ల అనుమతులు

**అద్భుతమైన సేవలు, అనూహ్యమైన ప్రగతి**
**వేగవంతంగా బిల్డింగ్, లేఔట్ ల అనుమతులు**
**రికార్డు స్థాయిలో రూ.1225 కోట్ల ఆదాయం**
**గత ఏడాది తో పోలిస్తే 137 శాతం పెరిగిన అనుమతులు**
**ఈ ఏడాది మొదటి 9 నెలలోనే 88 లక్షల చ.మీ కు పైగా బిల్ట్ అప్ ఏరియా కి అనుమతి**
**ఫైళ్ళ పరిష్కారానికి నిరంతర పర్యవేక్షణ**
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**

## ప్రజాబలం ప్రత్యేక కథనం



నగరం నలుమూలల విస్తృత అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న హెచ్ఎండిఏ అనూహ్యమైన ప్రగతి సాధిస్తూ, వేగవంతమైన పనితీరుతో ముందూ దూసుకుపోతోంది. గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దార్శనికతకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) భవనాలు, బహుళ అంతస్తుల భవనాలు, ఇళ్ల లేఔట్ లు, విల్లా లేఔట్ ల అనుమతులలో గణనీయమైన ఫలితాలు సాధిస్తోంది. గత సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలలలోనే అనుమతుల మంజూరు విషయంలో కానీ, ఆదాయం విషయంలో కానీ అద్భుతమైన పనితీరును ప్రదర్శించి ప్రజల మన్ననలు అందుకుంటోంది.

హెచ్ఎండిఏ ప్రస్థానంలో ప్రధానమైన అంశం నిర్దిష్ట కాలపరిమితిలో దరఖాస్తుల పరిష్కారం. ఈ ఏడాది దీనిలో గొప్ప ప్రగతిని సాధించింది. 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు మాత్రమే చూస్తే:

మొత్తం ఈ తొమ్మిది నెలల్లో 5,499 దరఖస్తులు వస్తే 6,079 దరఖాస్తులు పరిష్కరించడం జరిగింది. ఇది 2024లోని మొదటి తొమ్మిది నెలల తో పోలిస్తే 49 శాతం, 2023 తో పోలిస్తే 36 శాతం అధికం.

భవన అనుమతుల కోసం మొత్తం 2,961 దరఖాస్తులు వచ్చాయి. వీటి సంఖ్య 2024తో పోలిస్తే 18 శాతం, 2023తో పోలిస్తే 8 శాతం పెరిగాయి. వాటిలో 2,904 పరిష్కారం అయ్యాయి. అంటే 98 శాతానికి పైగా పరిష్కారం అయ్యాయి. (2024తో పోలిస్తే 47 శాతం, 2023తో పోలిస్తే 26 శాతం బిల్డింగ్ అనుమతులు పెరిగాయి). మొత్తం ఈ దరఖాస్తుల ద్వారా 88.15 లక్షల చదరపు మీటర్లకు పైగా బిల్ట్ అప్ ఏరియాకు అనుమతులు ఇవ్వడం జరిగింది.

2025లో, హెచ్ఎండిఏ మొత్తం 3,677 కొత్త దరఖాస్తులను స్వీకరించిందని వీటిలో బహుళ అంతస్తుల భవనాల (ఎంఎస్బి) అనుమతులు, ఓపెన్ ప్లాట్‌లతో లేఅవుట్, గృహాలతో లేఅవుట్ మరియు భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. వాటిలో 2,887 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసి 79 శాతం ఆమోద రేటును సాధించమని ఆయన వివరించారు. 2024లో 3,209 కొత్త దరఖాస్తులలో 1,216 అనుమతులు ఇచ్చి 38 శాతం ఆమోదం రేటు సాధించమని అన్నారు. 2023లో కొత్త దరఖాస్తులకు అనుమతులను ఇవ్వడంలో 58 శాతం ఆమోద రేటు నమోదయ్యిందని ఆయన చెప్పారు. 2023 ముందు కన్నా ఇప్పుడు అనుమతులు మంజూరు చేయడంలో గణనీయమైన వేగాన్ని సాధించామని తెలిపారు. నిర్మాణదారులకు, ప్రజలకు తమ సంస్థ ఒక నమ్మకాన్ని కలిగించడంతో వారిలో సానుకూల స్పందన వస్తోందని ఆయన తెలిపారు.

నిర్దిష్ట కాలపరిమితిలో వివిధ భవనాలు, లేఔట్ లు, లేఔట్ గృహాలు, బహుళ అంతస్తుల భవనాలకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో కూడా హెచ్ఎండిఏ ఉన్నత ఫలితాలను సాధించిందని శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడించారు. 2025 జనవరి నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో మొత్తం 6,079 ఫైళ్ళు పరిష్కారం అయ్యాయని, ఇది 2024తో పోలిస్తే 49 శాతం మరియు 2023తో పోలిస్తే 36 శాతం అధికం అని ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు హెచ్ఎండిఏ నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఇది పౌరులు, నిర్మాణదారులు మరియు పెట్టుబడిదారుల కోసం విశ్వసనీయమైన వాతావరణాన్ని ఏర్పరుస్తోందని ఆయన తెలిపారు.



**పటిష్టమైన పర్యవేక్షణ –జవాబుదారీతనం:**

మొత్తం ఈ విజయగాథ లో కీలకమైనది ఫైళ్ళను త్వరితగతిన పరిష్కరించడంలో ఒక పద్ధతి ప్రకారం నిర్వహిస్తున్న విధానం. ఎప్పటికప్పుడు పరిశీలన, ఇందుకు సంబంధించి ప్రతి అ ది, కా రి ని జ వా బు దా రీ చే య ం డ ం, క మి ష న ర్ స్థాయిలో రోజువారీ వాటిని సమీక్షించడం దీనిలో ముఖ్యమైన అంశాలు.

మొత్తం పెండింగ్ ఫైళ్ళను ఒక నిర్దిష్ట కాలపరమితి ప్రకారం విభజించి వాటిని పరిశీలించే యంత్రాంగాన్ని అభివృద్ధి చేశారు. 60 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, 30 పరిష్కరించడం, ప్రతి దరఖాస్తుకు తగిన ప్రతిస్పందన ఇచ్చేలా చూడడం, సరైన సమాచారాన్ని తగు రీతిలో పంచుకోవడం వంటి చర్యలు హెచ్ఎండిఏ పట్ల ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచిందని శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు.

%ఎవీణూ%లో 30 రోజులకు వి ం ం చి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను కఠినమైన వ ా ని ట రి ం గ్ మరియు నిరంతర ఫాలో–అప్ ద్వారా 2 శాతం లోపు తగ్గించగలిగామని, పూర్తిగా పెండింగ్ లేకుండా చేయడానికి మరిన్ని ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు.

**గత కొన్ని నెలల్లో అనుమతులు లభించిన కొన్ని బహుళ అంతస్తుల భవనాలు**



నుండి 60 రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళు ళ్ళ, 30 రోజుల లోపు పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, వారం రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు గా మొత్తం ఫైళ్ళను విభజించుకుని, ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే విధానాన్ని అమలు చేస్తోంది హెచ్ఎండిఏ. ఇది మంచి ఫలితాలను ఇస్తోందని కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. మొత్తం దరఖాస్తుల రావడం, వాటిని పరిష్కరించడం తమ పని విధానంలో చాలా ముఖ్యంగా భావిస్తున్నామని, అందుకే మంచి ఫలితాలు సాధించగలిగామని ఆయన వెల్లడించారు.

2023 ముందు నాటి పరిస్థితులతో పోలిస్తే, హెచ్ఎండిఏ లో పని వేగం పెరగడంతో పాటు, తక్కువ సమయంలో దరఖాస్తులను

**అసాధారణ ఆదాయ వృద్ధి: పట్టణాభివృద్ధికి ఆర్థిక పరిపుష్టి**

ఈ సంస్కరణల వల్ల ఆర్థికంగా కూడా చాలా సానుకూల ధోరణి కనిపిస్తుంది. 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు 9 నెలల్లో పర్మిట్ ఫీజు వసూళ్లు రూ.1,225 కోట్లకు పెరిగాయి, ఇది 2024తో పోలిస్తే 245% (రూ.355 కోట్లు) మరియు 2023తో పోలిస్తే 82% (రూ.674 కోట్లు) గణనీయంగా ఎక్కువ. 2025లో నెలవారీ ఆదాయం 2024 మరియు 2023 నెలల సంబంధిత నెలల్లో నెలవారీ ఆదాయం కంటే ఎక్కువగా ఉంది. 2025 సెప్టెంబర్‌లో మాత్రమే ఆదాయ వసూళ్లు రూ. 132 కోట్లు, ఇది సెప్టెంబర్ 2024 నుండి 263% పెరుగుదల. ఇది మౌలిక సదుపాయాలు పెంచడంతో పాటు, వనరుల సమీకరణ, మెరుగైన ప్రజా సేవలకు అద్దం పడుతుంది.

2025 మొదటి తొమ్మిది నెలలు బహుళ అంతస్తుల భవనాల అనుమతుల పరంగా చూస్తే అసాధారణమైన ప్రగతి సాధించమని మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ స్పష్టం చేశారు. ఈ కాలంలో తమ మొత్తం 77 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామని, వీటి ద్వారా 78.71 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలకు అనుమతి లభించగా, రూ.514 కోట్ల ఆదాయాన్ని రికార్డు స్థాయిలో సాధించగలిగామని చెప్పారు. ఇదే కాలంలో 2023లో కేవలం 55 దరఖాస్తులు మాత్రమే మంజూరయ్యాయి. అప్పుడు నిర్మాణ విస్తీర్ణం 37.03 లక్షల చదరపు మీటర్లు కాగా, ఆదాయం రూ.215 కోట్లుగా నమోదైంది. ఈ ఏడాది వృద్ధి గణనీయమైనదిగా నిలిచిందని ఆయన వెల్లడించారు.



హైదరాబాద్ నగర విస్తరణలో భాగంగా, గండిపేట్ మండల పరిధిలోని కొన్ని కీలక ప్రాంతాల్లో హెచ్ఎండిఏ ఇటీవల భారీ మల్టీ–స్టోరీడ్ నిర్మాణాలకు ఇటీవల కాలంలో కొన్ని అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులు నగర రూపురేఖలను మరచేలా కీలకంగా నిలుస్తున్నాయి. వాటిలో ఉదాహరణగా కొన్ని చూస్తే..

కొకాపేట్ గ్రామంలో 2.17 ఎకరాల విస్తీర్ణంలో ఒక బ్లాక్ నిర్మాణానికి అనుమతి లభించింది. ఇది 5 సెల్లార్లు ం గ్రౌండ్ ం 63 అంతస్తులు కలిగి ఉంటుంది. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 15,45,994 చదరపు అడుగులు, యూనిట్లు: 362.

అదే కొకాపేట్‌లో మరో ప్రాజెక్ట్ 7.71 ఎకరాలు, 5 బ్లాకులు, ప్రతి బ్లాక్ 4 సెల్లార్లు ం గ్రౌండ్ ం 56 అంతస్తులు. నిర్మాణ విస్తీర్ణం 55,44,206 చదరపు అడుగులు, యూనిట్లు: 656.

బండ్లగూడ జగీర్ గ్రామంలో 3.22 ఎకరాల ప్రాజెక్ట్‌లో 2 బ్లాకులు, 3 సెల్లార్లు ం స్టిల్ట్ ం 30 అంతస్తులు, నిర్మాణ విస్తీర్ణం 15,03,090 చదరపు అడుగులు, యూనిట్లు: 446.

అదే బండ్లగూడ జగీర్‌లో 2.34 ఎకరాల ప్రాజెక్ట్, 1 బ్లాక్, 2 సెల్లార్లు ం 5 పొడియం ం 47 అంతస్తులు, నిర్మాణ విస్తీర్ణం 13,51,476 చదరపు అడుగులు, యూనిట్లు: 344.

కొకాపేట్‌లో మరో ప్రధాన ప్రాజెక్ట్ 9.71 ఎకరాలు, 3 బ్లాకులుఇందులో 2 రెసిడెన్షియల్ బ్లాకులు (5 సెల్లార్లు ం గ్రౌండ్ ం 57 అంతస్తులు) మరియు 1 కమర్షియల్ బ్లాక్ (5 సెల్లార్లు ం గ్రౌండ్ ం 49 అంతస్తులు) ఉన్నాయి. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 66,03,556 చదరపు అడుగులు, యూనిట్లు: 594.

ఈ ప్రాజెక్టులు హైదరాబాద్ నగరానికి కొత్త ఆకృతి, ఆధునికత, మరియు ఆకాశాన్ని తాకే నిర్మాణ శైలిని అందిస్తున్నాయి.

అనుమతులు మరియు ఆదాయ పరంగా గత రెండు సంవత్సరాల్లో హెచ్ఎండిఏ ప్రగతి రెట్టింపు స్థాయికి చేరింది. ఇది పెరుగుతున్న డిమాండ్‌ను, హెచ్ఎండిఏ పారదర్శక విధానాలపై ప్రజల విశ్వాసాన్ని, అభివృద్ధి ప్రాజెక్టుల క్లియరెన్స్‌లో ఉన్న వేగాన్ని ప్రతిబింబిస్తుంది:

లి ఓపెన్ ప్లాట్‌లకు మంజూరైన లేఅవుట్ అనుమతులు 2,862 ఎకరాలను కవర్ చేశాయి (2024తో పోల్చితే 512% వృద్ధి), హౌసింగ్‌తో కూడిన లేఅవుట్లు 38.24 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని చేరాయి (2024తో పోల్చితే 186% వృద్ధి)లి బిల్డింగ్ అనుమతుల ద్వారా 88.15 లక్షల చదరపు మీటర్ల అభివృద్ధికి ఆమోదం లభించింది (2024తో పోల్చితే ం239%బీ 2023తో పోల్చితే ం87%)ఈ అసాధారణ ఆదాయ వనరులు హైదరాబాద్ నగర ప్రణాళికకు ప్రాణాధారంగా నిలుస్తోందిరోడ్లు, ప్రజా సౌకర్యాలు, పచ్చదన ప్రదేశాలకు ఇది కొత్త శక్తినిస్తుంది. హెచ్ఎండిఏ వేగవంతమైన పురోగతి వెనుక గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి స్పష్టమైన దార్శనికత, ప్రోత్సాహకరమైన మద్దతు, అధికారుల అహర్నిశ శ్రమ ఉందని మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ పేర్కొన్నారు. పారదర్శకత, బాధ్యత, నిబద్ధత ప్రతి అధికారిని అంచనాలకు మించి పనిచేయడానికి ప్రేరేపించింది. ఈ విధంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ పురోగతికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

---

# విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

# మాది ఫ్రెండ్లీ గవర్నమెంట్ ...

# సోషల్ వెల్ఫేర్ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్...




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మంత్రి అడ్లూరి చేతుల మీదుగా గ్రూప్ 2 అభ్యర్థులకు ఏఎస్ డబ్ల్యూ ఓ లుగా నియామక పత్రాలు అందజేత

హైదరాబాద్, అక్టోబర్ 21:బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పని చేస్తున్నారని, సీఎం అవలంబిస్తున్న ఫ్రెండ్లీ గవర్నమెంట్ పరిపాలనకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ గారు అన్నారు.

గ్రూప్ 2 పోటీ పరీక్షల్లో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులుగా నియమితులైన అభ్యర్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లోని ఎస్సీ డెవలప్మెంట్ అభివృద్ధి శాఖ మంత్రి కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టాక వేలాది మంది కి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని తదనుగుణంగా అధికారులు పనిచేయాలని గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమ కోసం క్రమశిక్షణతో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో వ్యయప్రయాసాల కోర్చి శ్రమిస్తే మీరు ఈ స్థాయికి వచ్చారని, మంచి పాలన అందించి ప్రభుత్వానికి, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మంచి చదువుని ఇచ్చి మంచి భవిష్యత్తును ఇవ్వాలని మంత్రి కోరారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ తో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బిఏఎస్) పథకానికి సంబంధించిన 25 శాతం నిధులను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఇప్పించారని అభినందించారు. హాస్టల్ విద్యార్థులకు 40% చార్జీలను 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని, సహకరించిన మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఏఎస్డబ్ల్యూఓ అధికారులకు అభినందనలు తెలిపారు.

ఎస్సీడిడి సెక్రెటరీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ ఏఎస్డబ్ల్యూ ఓ అధికారులు గా నియమితులైన వారందరూ వృత్తి రీత్యా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, హాస్టల్ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని, ఇంతటితో ఆగకుండా గ్రూపు 1 అధికారులుగా రాణించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎస్సిడిడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్ తదితరులు హాజరయ్యారు. ఎస్ సి డి డి కమిషనర్ కార్యాలయ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ కార్యక్రమానికి స్వాగతం పలుకగా, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

ఏ ఎస్ డబ్ల్యూ ఓ లుగా నియమితులైన వారికి ఈ సందర్భంగా మంత్రి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా నియమితులైన గ్రూప్ 2 అధికారులు మంత్రికి గారికి శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపి మంత్రి ఆశీస్సులను తీసుకున్నారు.

# శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యం

**పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది**
**పోలీసుల గౌరవం పెంచుతాం...వారి కుటుంబాల సంక్షేమం భాద్యత మాదే**
**సోషల్ మీడియా నేరాలు పోలీసుశాఖకు ఓ సవాలు**
**రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయాలి**
**మంగళగిరిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

అమరావతి, అక్టోబర్ 21: రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.


శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షించటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్ కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నె తెచ్చేలా పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం "దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సీఆర్పీఎఫ్ కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ." అని అన్నారు.

**ఈగల్- శక్తి బృందాలతో ఆదర్శంగా ఏపీ పోలీస్ శాఖ**

"శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అప్పుడే సంక్షేమం అందరికీ అందుతుంది. ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అప్పుడే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు ఉంటాయి. ఇవన్నీ ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. సమాజంలో అలజడి ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్ పై ఖచ్చితంగా ఉంటాను. తమ పెట్టుబడులు సురక్షితంగా ఉంటాయనే నమ్మకంతో పరిశ్రమలు, కంపెనీలు వస్తాయి. అదే నమ్మకంతో విశాఖలో గూగుల్ పెట్టుబడులు పెట్టింది. విశాఖలో గూగుల్ పెడుతున్న పెట్టుబడులు దేశంలోనే అతి పెద్ద పెట్టుబడి. 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా హబ్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. అప్పుడే ఏపీ అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుంది. ఏపీ పోలీసులు అంటే ఒక బ్రాండ్. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజంను అణిచి వేయడంలో ఏపీ పోలీసులు ఎంతో పేరు తెచ్చుకున్నారు. పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. సిద్ధాంతం పేరుతో, ఆధిపత్యం కోసం, డబ్బుల కోసం నేరాలు చేసే వారు ఉన్నారు. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరాల తీరు మారుతోంది. క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారు. వారి ఆట కట్టించాలంటే పోలీసు శాఖ కూడా అప్డేట్ అయి ఉండాలి. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్... ఇలా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ప్రతీ 50 మీటర్లకి ఒక సీసీ కెమేరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీస్ యంత్రాంగానికి మూడో కన్నులా పనిచేస్తుంది. ఎవరు ఎక్కడ ఏ తప్పు చేసినా రికార్డెడ్‌గా పట్టుకునే వీలు కలుగుతుంది. టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ, అధునాతన పోలీస్ స్టేషన్లు, ఈగల్ , శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రోన్లతో గంజాయి పంటను గుర్తించి ధ్వంస చేస్తున్నారు. స్మగ్లింగ్‌ను అరికడుతున్నారు. అడవుల్లో డ్రోన్లు ఎగరేసి ఎర్ర చందనం దొంగలను కట్టడి చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసు శాఖకు అభినందనలు. డబ్బుల కోసం రౌడీయిజం చేసే ముఠాలుగా మారుతున్న వారిని కట్టడి చేయాలి. తప్పు చేసే వారికి పోలీస్ అంటే భయం ఉండాలి. అప్పుడే నేరాలు తగ్గుతాయి." అని ముఖ్యమంత్రి అన్నారు.

**రాజకీయ ముసుగు వేసుకుని వస్తున్నారు**

"సమాజంలో అశాంతి సృష్టించి...లబ్ధి పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సృష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్ గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జీడీ నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సీసీ టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది." అని సీఎం స్పష్టం చేశారు.



**పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం**

"ఆధునికీకరణలో టెక్నాలజీలో పోలీస్ శాఖ ముందుండాలి. నూతన పాలసీలు తీసుకొచ్చాం. గ్రేహౌండ్స్ ను చాలా పటిష్టంగా తయారు చేశాం. రౌడీయిజం చేయాలనుకున్న వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. సైబర్ నేరాలకు పాల్పడాలంటే భయపడాలి. నేరాల కట్టడి విషయంలో కఠినంగా వ్యవహరించాలి. శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నా పై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. మనం చేసే పనులే శాశ్వతం. మంచి పనులు చేస్తున్న పోలీస్ శాఖను అభినందిస్తున్నా. పోలీసుల వైద్య సేవలకు 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేశాం. శాఖాపరమైన పదోన్నతులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం కావాలి. దీనికి శాంతి భద్రతలు చాలా ముఖ్యం. విపత్తులు, కరోనా లాంటి మహమ్మారి వంటివి వచ్చినా... ముందుండి ప్రజల కోసం పోలీసులు మొదటి అడుగులు వేశారు. పోలీసులు తమ విధుల కోసం కుటుంబాన్ని సుఖ సంతోషాలను త్యాగం చేస్తున్న పోలీస్ కుటుంబాలకు నమస్కారాలు."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్ తో మంత్రి నారా లోకేష్ భేటీ
## విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ కు ప్రతినిధి బృందాన్ని పంపాల్సిందిగా ఆహ్వానం



ఆస్ట్రేలియా (సిడ్నీ): న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... అడ్వాన్స్ డ్ మ్యానుఫ్యాక్చరింగ్, స్టార్టప్‌లు, గ్రీన్ టెక్నాలజీలలో సహకారాన్ని ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ న్యూ సౌత్ వేల్స్ ఇన్నోవేషన్ & ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఇన్నోవేషన్, వాణిజ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో న్యూ సౌత్ వేల్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య ఒప్పందాన్ని (%వీశీఖ%) సులభతరం చేయండి. న్యూ సౌత్ వేల్స్ ఇన్నోవేషన్ క్లస్టర్లను ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఇన్నోవేషన్ & స్టార్టప్ హబ్‌లతో (విశాఖపట్నం, అమరావతి, అనంతపురం) అనుసంధానించే ఎక్స్చేంజి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వండి.



రెన్యూవబుల్ ఎనర్జీ, మెడిటెక్, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పనిచేస్తున్న న్యూ సౌత్ వేల్స్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ కారిడార్లలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సాహించండి. క్లీన్ టెక్, కృత్రిమ మేధస్సు (AI), సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పరిశోధన & అభివృద్ధి (R&D) కోసం న్యూ సౌత్ వేల్స్ విశ్వవిద్యాలయాలు, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల మధ్య సహకారానికి ప్రోత్సహం అందించండి. విశాఖపట్నంలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ -2025కి న్యూ సౌత్ వేల్స్ మంత్రి నేతృత్వంలో వ్యాపార ప్రతినిధి బృందాన్ని ఆంధ్రప్రదేశ్ కు పంపించండి. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డును (APEDB) న్యూ సౌత్ వేల్స్ ఆసియా-పసిఫిక్ వాణిజ్య కార్యక్రమాల్లో చేర్చేందుకు సహకారం అందించండి. న్యూ సౌత్ వేల్స్ ఇన్నోవేషన్ ఏజెన్సీలు, ఆంధ్రప్రదేశ్‌లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా సంయుక్త ఇంక్యుబేషన్ కార్యక్రమాలను అన్వేషించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో ఎన్ఎస్ డబ్లు ఇన్నొవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంథివోంగ్ కూడా పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన నగరాల అభివృద్ధికి సహకరించండి
## పారమట్టా లార్డ్ మేయర్ మార్టిన్ జైటర్ తో మంత్రి లోకేష్ భేటీ





ఆస్ట్రేలియా (సిడ్నీ): గ్రేటర్ సిడ్నీలో కీలక నగరం పారమట్టా లార్డ్ మేయర్ మార్టిన్ జైటర్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పారమట్టాలో స్థానిక వ్యాపారాలను పెంచడం, పెట్టుబడులను ఆకర్షించి గ్లోబల్ సిటీగా మార్చడంలో జైటర్ కృషిని మంత్రి లోకేష్ ప్రశంసించారు. ప్రజారవాణా, గ్రీన్ స్పేసెస్ ను అభివృద్ధి చేయడంలో చొరవ చూపిన జైటర్, పారమట్టా స్క్వేర్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. గత 20 సంవత్సరాలుగా లోకల్ గవర్నెన్స్, కమ్యూనిటీ డెవలప్ మెంట్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సార్టప్ స్టేట్ గా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన నగరాల అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా కోరారు. అనంతరం హారిస్ పార్కులో లిటిల్ ఇండియా పేరుతో ఏర్పాటు చేసిన రివర్ సైడ్ ఫుడ్ కోర్టును సందర్శించారు.

## గిరిజన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడాలి:జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సిరికొండ మండలం రాయగూడలో మంగళవారం రాత్రి రామ, సామ్రాట్ అశోక చారిటేబుల్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుస్సాడి %-% దండారి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐ టి డి ఏ పీ ఓ ఖుష్బూ గుప్తా, ఎస్సీ కమిషన్ సభ్యులు నీల బాయి పాల్గొని గిరిజన కళాకారులతో కలిసి నృత్య ప్రదర్శనలలో పాల్గొన్నారు.

ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్థానిక గిరిజన కళాకారులు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని తమ కళారూపాలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల సాంప్రదాయాలు, సంస్కృతి తెలంగాణకు ప్రత్యేక గౌరవం తెచ్చిపెడుతున్నాయని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు కొత్త తరం యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గిరిజన కళల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గిరిజనులు ప్రదర్శించే గుస్సాడి దండారి నృత్యాలు వారి ఆత్మీయత కు ప్రతీకలని అన్నారు.

అనంతరం అధికారులను ట్రస్టు సభ్యులు, మహిళలు శాలువాలతో సన్మానించారు.

అంతకుముందు గ్రామంలోని కొమురం భీం విగ్రహానికి కలెక్టర్, ఎస్పీ, పి ఓ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు అశోక్, గిరిజన నాయకులు, విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీ సీఫుడ్ పరిశ్రమ నెట్ వర్కింగ్ కు సహకారం అందించండి
## ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపుదలకు కలిసి పనిచేయండి
## సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ

ఆస్ట్రేలియా (సిడ్నీ): సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియాప్రతినిధులు, ఆ సంస్థ సీఈవో వెరోనికా పాపకోస్టా, ఎస్ఐఏ ఎంగేజ్ మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్లేలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీ సమీపాన పారమట్టాలో భేటీ అయ్యారు. సీ ఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా సీఈవో వెరోనికా పాపకోస్టా మాట్లాడుతూ... 2017 నుండి ప్రారంభమైన SIA లో ఆస్ట్రేలియాలోని వైల్డ్ క్యాచ్, ఆక్వాకల్చర్, సీఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందిన 30వేలకు పైగా వ్యాపారులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. తమ సంస్థ ప్రతి ఏటా ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థకు AUD 3.5 బిలియన్ విలువైన వాటాను అందిస్తోందని చెప్పారు. బయో సెక్యూరిటీ, ఎగుమతి పనితీరును మెరుగుపరచేందుకు ప్రభుత్వ, పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... సముద్ర ఉత్పత్తుల ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్ భారత్ లో అగ్రగామిగా ఉంది. దేశం మొత్తమ్మీద ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీ 60శాతానికి పైగా వాటా కలిగి ఉంది, 2024-25లో %వి%7.4 బిలియన్ డాలర్ల (రూ.66 వేలకోట్లు) విలువైన 16.98 మిలియన్ టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఏపీ నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యాయి. ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో ఆంధ్రప్రదేశ్ సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులను అనుసంధానించేందుకు ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టండి. భారత సముద్ర ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా పరిశ్రమదారులు, ఆస్ట్రేలియా దిగుమతి దారుల మధ్య భాగస్వామ్యాలను సులభతరం చేయండి. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత, నిల్వ కాలాన్ని పెంచేందుకు ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ మేనేజ్ మెంట్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేయండి. పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ ఉత్పాదకతను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆక్వా కల్చర్, మత్స్య సంపద నిర్వహణకు ఏపీ ఆక్వా పరిశ్రమదారులతో కలిసి నైపుణ్యాన్ని పంచుకోండి. ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ వంటకాలను ప్రోత్సహించి, కలినరీ టూరిజంను ఆకర్షించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టండి. సముద్ర మట్టాల పెరుగుదల, తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేలా ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ పరిశ్రమలో



నిరోధకశక్తిని పెంచే ప్రాజెక్టులపై కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.

# యానాం బీచ్ లో సంక్రాంతి సంబురాలు

కాకినాడ, అక్టోబరు 21, సువిశాల సాగరతీరం.. తెలుపు వర్ణంలో ఆకట్టుకునే తీరంలోని ఇసుక తిన్నెలు.. కాసేపు తీరంలో గడిపితే మనసుకు, తనవుకు తాకుతూ అవధులు లేని ఉత్సాహాన్ని ఇచ్చే పిల్లతిమ్మెరలు.. అల్లంత దూరంలోనే పచ్చని తివాచీ నిలబెట్టిన చందంగా కనిపించే సరుగుడు తోటలు.. బీచ్ కు వెళ్లే ముందే రా రమ్మని ఆహ్వానం పలికే ఉప్పుటేరుల్లో బోట్ షికార్లు.. ఇక నోరూరించే ఘుమఘుమల పసందైన గోదావరి వంటకాలు.. ఇక సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింభించేలా ప్రత్యేక కార్యక్రమాలు.. జాతీయ స్థాయిలో క్రీడా పోటీలు.. రాత్రి అయితే చాలు వినోద కార్యక్రమాలు.. ఇలా ఒక్కటేమిటి.. అన్ని హంగులతోనూ ఈ సారి సంక్రాంతి పండుగను అదిరిపోయే స్థాయిలో ప్లాన్‌చేస్తున్నారు. ఎక్కడ అనుకుంటున్నారా.. అదేనండీ ఆంధ్రా గోవా.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ఉప్పలగుప్తం మండలం సూరసాన యానాం బీచ్‌లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా సంక్రాంతి పండుగ సంబంరం బీచ్ ఫెస్టివల్‌గా ప్లాన్ చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఇంకా మూడు నెలల సమయం ఉంది. అయినా ముందస్తుగానే అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సారథ్యంలో పక్కాగా మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు విడుదల చేయడంతోపాటు చమురు, సహజ వాయు సంస్థల సీఎస్సార్ నిధుల ద్వారా పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా యానాం బీచ్ లో అధికారులు పర్యటించి ప్రణాళిక సిద్ధం చేశారు. సంక్రాంతి పండుగ మూడు రోజులు ఇక్కడికి స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో తరలివచ్చే అవకాశాలు ఉండడం వల్ల రోడ్లు అభివృద్ధి, పర్యాటకులు ఉండేందుకు రిసార్ట్‌లు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, భద్రత, రవాణా సదుపాయం ఇలా అనేక అంశాలపై పరిశీలించి ముందస్తు ఏర్పాట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యానాం బీచ్ వరకు నేరుగా భారీ వాహనాలు సైతం వెళ్లేలా పక్కా సీసీ రోడ్లు నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యాయి. బీచ్ ఫెస్టివల్‌కు వచ్చే క్రౌడ్ ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టకుని ఇన్ రోడ్.. ఔట్ రోడ్డు లెక్కన రెండు విశాలమైన సీసీ రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అవాంతరాలు కలుగకుండా ఈ ఏర్పాట్లు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటలకులకు హాస్ప?టాలిటీ సదుపాయం, ఇతర సదుపాయాలతోపాటు మూడు నెలల వ్యవధిలో నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు..గతేడాది జాతీయ స్థాయి మహిళా బీచ్ వాలీబాల్ పోటీలు భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ ఏడాది కూడా అంతకంటే భారీ స్థాయిలో సంక్రాంతి పండుగకు ముందే నిర్వహించాలని ఆలోచనలో ఉన్నామంటున్నారు. దీనికి తోడు పగటి పూట బోట్ షికార్, బీచ్ సాండ్ వెహికల్స్, స్కై డ్రైవింగ్, బెలూన్ డైవింగ్ ఇలా పలు అడ్వెంచర్ ఈవెంట్స్ నిర్వహించేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి 3 రోజులు కూడా యానాం బీచ్‌లోనే భారీ ఎత్తులో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ తెలిపింది. దీనికోసం ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు దిశగా కృషిచేస్తున్నామన్నారు. భారీ భోగి మంటల నుంచి రంగవల్లుల అలంకరణ తదితర సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించేలా పండుగ నిర్వహిస్తామని, ఈ ఏడాది బీచ్ ఫెస్టివల్ తరలి వచ్చేందుకు వసతి, సదుపాయాల కల్పనకు ముందస్తుగానే ఆంధ్రాగోవా బీచ్ ఫెస్టివల్ అనే వెబ్ సైట్ ద్వారా స్లాట్లు తెరుస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నుంచి ఎస్.యానాం బీచ్‌కు చేరుకోవాలంటే 34 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అమలాపురం నుంచి బీచ్ వరకు పక్కా రోడ్లు సదుపాయాలున్నాయి. బస్సు సదుపాయం కూడా ఉంది. ఇక రాజమండ్రి నుంచి వచ్చేవారు రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి అమలాపురం వచ్చి అమలాపురం నుంచి ఎస్.యానాం చేరుకోవచ్చు. కాకినాడ నుంచి అమలాపురం వచ్చి అక్కడి నుంచి ఎస్.యానాం బీచ్‌కు సునాయాసంగా చేరుకోవచ్చు.

# పతంగుల గోదామ్ లో భారీ అగ్ని ప్రమాదం



హైదరాబాద్ మంగళహాట్ పోలీస్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్టేషన్ సమీపంలో పతంగుల తయారీ గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గోదాంలో పెద్ద మొత్తంలో పతంగులు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. పొగలు కమ్మేయడంతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న మంగళహాట్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అదృష్టవశాత్తూ ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం.




# స్టేట్స్ లో ట్వీట్స్ వార్...

విశాఖపట్టణం, అక్టోబరు 21, స్టేట్స్ అండ్ ట్వీట్స్ వార్ నడుస్తూనే ఉంది. ఏపీ, కర్ణాటక మినిస్టర్స్ మధ్య ఇన్వెస్ట్‌మెంట్స్‌పే డైలాగ్ వార్ కొనసాగుతోంది. బెంగళూరులో రోడ్లు బాలేవు..సౌకర్యాలు కల్పించడం లేదని కంపెనీల సీఈవోలు పెట్టిన పోస్టులతో వివాదం మొదలై..లోకేశ్ రెస్పాండ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇప్పుడు మరోసారి గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ చేసిన ట్వీట్‌కు లోకేశ్ అదే స్థాయిలో రియాక్ట్ కావడం ఆసక్తికరంగా మారింది. కర్ణాటక మంత్రులు?ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. బెంగళూరులో పరిశ్రమలను రన్ చేయలేకపోతున్నామని..అక్కడి నుంచి వెళ్లిపోతామంటూ పలువురు ఇండస్ట్రియలిస్టులు స్టేట్‌మెంట్లు ఇవ్వడం ఆ మధ్య చర్చకు దారితీసింది. ఇదే అదునుగా..ఏపీకి వచ్చేయండి..మీకు రెడ్ కార్పెట్ వెల్‌కమ్ అంటూ లోకేశ్ చేసిన ట్వీట్స్ ఆసక్తికరంగా మారాయి. బెంగళూరులో రోడ్లు, ఇతర సౌకర్యాలు, వసతులపై ఏరో స్పేస్ పార్క్, బ్లాక్ బక్ అనే పరిశ్రమ అసంతృప్తిపై గతంలోనే లోకేశ్ రియాక్ట్ అయ్యారు.ఏరో స్పేస్ పార్క్‌ను అనంతపురంకు..బ్లాక్ బక్ పరిశ్రమలను విశాఖపట్నానికి తరలించాలని కోరారు. దీంతో కర్ణాటక రాజకీయాల్లో కాక రేగింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే పరిశ్రమలు ఏపీకి తరలిపోతున్నాయని అక్కడి విపక్షాలు సిద్దరామయ్య సర్కార్‌పై అటాక్ స్టార్ట్ చేయడంతో..15 రోజుల క్రితం పెద్ద రచ్చే అయింది. అప్పటినుంచే ఏపీ, కర్ణాటక మంత్రుల మధ్య ట్వీట్ వార్ మొదలై..ఈ మధ్య కాస్త చల్లబడిందిఇప్పుడు గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ ప్రియాంక్ ఖర్గే చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం అడ్డగోలుగా రాయితీలు ఇచ్చి గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తెచ్చుకుందన్నారాయన. అన్ని రాయితీలు ఇస్తే ఏ రాష్ట్రం అయినా పెట్టుబడులు తెచ్చుకోవచ్చన్నారు. అంతేకాదు ఏపీ అప్పులు ఇప్పుడు దాదాపు రూ.10 లక్షల కోట్లకు పెరిగాయని, కేవలం ఒక సంవత్సరంలోనే రూ.లక్షా 61 వేల కోట్లకుపైగా అప్పులు తీసుకున్నారని కూడా ప్రియాంక్ ఖర్గే ట్వీట్ చేశారు.ఆంధ్రా ఫుడ్ స్పైసీగా ఉంటుందని..ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కాస్తంత ఘాటు ఉన్నా.. దాన్ని ఆస్వాదిస్తారు. కానీ పోషకాహార నిపుణులు ఆహారంలో సమతుల్యత ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. అలాగే ఆర్థికవేత్తలు కూడా బ్యాలెన్స్‌డ్ బడ్జెట్‌ను మెయింటేన్ చేయాలని చెబుతున్నారంటూ ప్రియాంక్ ఖర్గే తన ట్వీట్‌లో చెప్పుకొచ్చారు. ఏపీ ఐటీ మంత్రి లోకేశ్..ప్రియాంక్ ఖర్గేకు కౌంటర్ ఇచ్చారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడంపై పొరుగు రాష్ట్రాల్లో అలజడి మొదలైందన్నారు. ఆంధ్రా ఆహారం కారంగా ఉంటుందని అంటున్నారని, తమ పెట్టుబడులు కూడా అలాగే అనిపిస్తున్నాయని చురకలు అంటించారు. పొరుగువారికి ఇప్పటికే ఆంధ్రా కారం ఘాటు సెగ తగులుతుందని లోకేశ్ ఇచ్చి పడేశారు. ఈ ట్వీట్ వార్ లో ఏపీ ఐటీ మినిస్టర్ చుట్టూ చర్చ జరుగుతోంది. ఏపీకి ఇన్వెస్ట్‌మెంట్స్ తేవడంలో లోకేశ్ కీరోల్ ప్లే చేస్తున్నట్లుగా ఆయనకు హైప్ క్రియేట్ అవుతోంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇద్దరిలో ఎవరూ కూడా కర్ణాటక మంత్రుల ట్వీట్స్‌పై రియాక్ట్ కావడం లేదు. ప్రియాంక్ ఖర్గే అయినా..డీకే శివకుమార్ వ్యాఖ్యలు చేసినా..లోకేశే వారికి కౌంటర్ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ ఐటీ మినిస్టర్‌గా లోకేశ్ పెట్టుబడులు తెస్తుంటే..కర్ణాటక మంత్రులు అడ్డుకుంటున్నారని..జనాల్లో చర్చ జరుగుతోంది.గూగుల్ డేటా సెంటర్ అగ్రిమెంట్ నుంచి..ఇటు ఏపీలో విపక్ష వైసీపీ విమర్శల దాక..అటు కర్ణాటక మంత్రుల ట్వీట్స్‌తో లోకేశ్ సెంట్రిక్‌గా డిస్కషన్ నడుస్తోంది. అటు ఐటీ ఫీల్డ్‌లోనూ..ఇటు ఏపీ పబ్లిక్‌లోనూ..నేషనల్ మీడియాలోనూ లోకేశ్ ట్వీట్స్‌పై డిస్కషన్ నడుస్తోంది. గూగుల్ డేటా సెంటర్ రాక సందర్భంగా ఎంతగా ప్రచారం చేసుకోవాలో అంతకంటే ఎక్కువే మైలేజ్ పొందే ప్రయత్నం చేస్తోంది కూటమి. పైగా బెంగళూరులో రోడ్లు, సౌకర్యాలు, వసతుల సరిగ్గా లేవని కంపెనీల సీఈవోలు చేస్తున్న ట్వీట్లను లోకేశ్ ప్లస్ పాయింట్‌గా మార్చుకోవడంతో..ఓవరాల్ ఎపిసోడ్‌లో ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ హైలెట్ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. కర్ణాటక మంత్రులు, ఏపీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్‌కు ఎండ్ కార్డ్ పడేదెప్పుడో చూడాలి.

# రెండు లక్షల మందికి ఉద్యోగాలు

విశాఖపట్టణం, అక్టోబరు 21,విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కూడా జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం ఒక గిగావాట్ డేటా సెంటర్‌ను విశాఖలో గూగుల్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఐదేళ్లలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది. అయితే గూగుల్ కోసం ఏపీ ప్రభుత్వం ఇప్పటికే మూడు ప్రాంతాలను ఎంపిక చేసింది. ముడసర్లోవ, తర్లువాడ, రాంభిల్లి మండలంలోని భూములను గూగుల్ కోసం కేటాయించనున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ ప్రతినిధులు ఆ ఆయా ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.విశాఖపట్నంలో గూగుల్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఐదేళ్లలో సుమారుగా లక్షా 33 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ఢిల్లీలో ఇటీవల ఏపీ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మేరకు గూగుల్ సంస్థ విశాఖలో వేయి మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం విశాఖలో స్థల పరిశీలన జరుగుతోంది. గూగుల్ సంస్థ ప్రతినిధులు విశాఖలో పర్యటిస్తున్నారు. అనువైన ప్రాంతం కోసం అన్వేషిస్తున్నారు. గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం తర్లువాడ, ముడసర్లోవ ప్రాంతాలతో పాటుగా అనకాపల్లిలో జిల్లాలోని రాంబిల్లి మండలంలోని భూములను కూడా కేటాయించనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ కన్సల్టెంట్లు.. ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములను పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర రెవెన్యూ అధికారులతో చర్చించారు. గూగుల్‌కు కేటాయించిన భూములలో సర్వే చేపట్టి అనంతరం హద్దులను నిర్దేశించనున్నారు.గూగుల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములలో తొలుత తర్లువాడ వద్ద పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ముడసర్లోవ వద్ద గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం కేటాయించే భూములు.. సింహాచలం ఆలయానికి చెందినవి. దీంతో దేవస్థానంతో చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే రాంబిల్లిలోని భూములు నౌకాదళం కేంద్రానికి సమీపంలో ఉన్నాయి. దీంతో నౌకాదళం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న మీదట.. తర్లువాడ వద్ద భూములు సిద్ధంగా ఉండటంతో అక్కడే తొలుత పనులు ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పోలీస్ భద్రతను కూడా పెంచారు. త్వరలోనే సర్వే చేపట్టనున్నారు. ఆ తర్వాత ఫెన్సింగ్ నాటే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న గూగుల్ సంస్థ.. ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. గూగుల్ పెట్టుబడుల ద్వారా విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారుతుందని ప్రభుత్వం చెప్తోంది. మరోవైపు అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావటం విశేషం. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా ఏపీ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి 2028-32 మధ్య కాలంలో ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందని అంచనా.అలాగే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,88,220 ఉద్యోగాలు వస్తాయని చెప్తున్నారు. మరోవైపు డేటా సెంటర్ వలన ఎక్కువగా ఉద్యోగాలు రావని వైసీపీతో పాటు మరికొందరి వాదన. కేవలం డేటా స్టోరేజీ కోసం మాత్రమే ఉపయోగిస్తారని.. దీనితో లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావటం కష్టమంటున్నారు. అయితే గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ పెట్టుబడులతో మరిన్ని కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంటుందని.. ప్రభుత్వం చెప్తోంది.

# 5 వేల ఎకరాల్లో వక్క సాగు

అనంతపురం, అక్టోబరు 21,అనంతపురం రైతులు వక్క సాగుతో ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారు. ఒక్కసారి నాటితే వందేళ్ల పాటు దిగుబడినిచ్చే ఈ పంటతో ఎకరాకు రూ.4 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తూ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు. అనంతపురం జిల్లాలోని పలు మండలాల్లో 5 వేల ఎకరాల్లో వక్క సాగు చేస్తున్నారు. చల్లని వాతావరణ ఈ పంట సాగుకు అనుకూలం అంటున్నారు రైతులు.వ్యవసాయం అంటే ప్రకృతితో జూదం ఆడటం లాంటిదే. వాతావరణం మొదలు వాడే విత్తనాలు, వేసే మందులు ఇలా ప్రతిది పంట దిగుబడి మీద ప్రభావం చూపుతాయి. ఒకవేళ అన్ని కలిసి వస్తే.. మార్కెట్‌లో ధర ఉండదు. అయితే ఈ సమస్య ఎక్కువగా సంప్రాదాయ పంటల సాగు విషయంలోనే ఎదురవుతుంది. అలా కాకుండా కాస్త భిన్నంగా ఆలోచించి... ఇతర పంటల సాగు మీద రైతులు దృష్టి సారిస్తే.. పెట్టుబడి ఖర్చులు కలిసి రావడం మాత్రమేకాకఏళ్ల తరబడి ఆదాయం పొందేందుకు కూడా అవకాశం ఉంటుంది. అనంతపురం రైతులు ఇదే మార్గాన్ని అనుసరిస్తున్నారు. ఒక్కసారి సాగు చేస్తే.. వందేళ్ల పాటు దిగుబడి ఇచ్చే పంటల సాగును ఎంచుకున్నారు...ఉమ్మడి అనంతపురం జిల్లా రైతుల జీవితాల్లో వక్క సాగు వెలుగులు నింపుతుంది. జిల్లా వ్యాప్తంగా 5 వేల ఎకరాల్లో వక్క సాగు చేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు పలువురు రైతులు. మరీ ముఖ్యంగా జిల్లాలోని అగళి, అమరాపురం, కుందుర్పి, మడకశిరి, గుడిబండ, కళ్యాణదుర్గం, శెట్టూరు వంటి మండలాల్లో.. దాదాపు 5 వేల ఎకరాల్లో వక్క సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో వక్క సాగుకు అనుకూలమైన వాతావరణం ఉండటమే కాక.. ఈ రైతులు సేంద్రియ పద్ధతుల్లో పంట సాగు చేస్తూ.., తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జిస్తూ.. ఆర్థికంగా ఎదుగుతున్నారు.నీటి వసతి పుష్కలంగా ఉన్న ఏ నేలలో అయినా వక్కను పండించవచ్చు. ఒక్కసారి ఈ పంటను నాటితే వందేళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఎకరాకు 400-500 మొక్కలు నాటుకోవచ్చు. రెండేళ్ల వయసున్న మొక్కలను నాటితే కేవలం నాలుగు సంవత్సరాల్లోనే పంట చేతికి వస్తుంది. ఆగస్టు నుంచి జనవరి వరకు మొత్తం 5 విడతల్లో పంట కోస్తారు. చల్లటి వాతావరణం వక్క దిగుబడిని పెంచుతుంది అంటున్నారు రైతులు. అందుకే వారు వక్క పంట చుట్టూ.. అవిస, బూర మొక్కలను నాటుతున్నారు. దీని వల్ల వాతావరణం చల్లగా ఉంటుంది. ఇక పంట సాగులో.. పశువుల పేడ, సేంద్రియ ఎరువులు వాడితే అదిక దిగుబడి వచ్చి.. మంచి లాభాలు వస్తాయంటున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని అగళి, అమరాపురం మండలాల్లో.. 60 నుంచి 100 ఏళ్ల వయసున్న తోటల్లో ఇప్పటికి కూడా దిగుబడి తగ్గలేదని రైతులు చెప్పుకొచ్చారు.వక్క సాగు విషయానికి వస్తే.. ఈ మొక్కలు నాటడానికి ఎకరాకు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. ఇక ఆదాయం విషయానికి వస్తే.. బయటక బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ వక్క ధర రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు పలుకుతోంది. ఎకరాకు ఎంత లేదన్నా.. 6-8 క్వింటాళ్ల దిగుబడి వస్తే రూ.4 లక్షల వరకు ఆదాయం వస్తుంది.


వక్కతో పాటు మిరియాలు, తమలపాకులు అంతర పంటలుగా సాగు చేస్తే అదనపు ఆదాయం పొందేందుకు అవకాశం ఉంది అంటున్నారు ఈ పంటను సాగు చేస్తున్న రైతులు. వక్కను ప్రాసెస్ చేసిన తర్వాత మిగిలిపోయే గుజ్జును కిలో రూ.150 చొప్పున అమ్ముతున్నారు. వక్క మట్టలతో ప్లేట్లు తయారు చేయడం వల్ల స్థానికులకు ఉపాధి లభిస్తోంది. కనుక రైతులు ఇలాంటి ప్రత్యామ్నాయం పంటల సాగు మీద దృష్టి సారించాలంటున్నారు వ్యవసాయ శాఖ అధికారులు.

# శివకేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీక మాసం -హిందువులందరికీ కార్తికమాస ప్రారంభ శుభాకాంక్షలు



కార్తీక మాసము తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల, పౌర్ణమి రోజున కృత్తిక నక్షత్రము (అనగా చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసిన రోజు) కావున ఈ నెల కార్తీకము. హిందువులకు ఈ నెల శివుడు మరియు విష్ణువు లిద్దరి పూజ కొరకు చాలా పవిత్రమైనది. ఈ కార్తీకమాసము స్నానములకు మరియు వివిధ వ్రతములకు శుభప్రథమైనది. స్కంద పురాణంలో ఈ విధంగా పేర్కొనబడినది:న కార్తికసమో మాసో న కృతేన సమం యుగమ్,న వేదసదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమమ్. అర్థం: కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదు; సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదు; వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు; గంగానది వంటి ఇతర నదేదీ లేదు. ధార్మిక యోచనలు కలిగిన ప్రజలు ఏకభుక్తము, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి దగ్గర దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి, దీపదాన ఫలితాన్ని పొందవచ్చును. కార్తీక మాసంలో ఉభయ పక్షములందు అనేక వ్రతములు ఉన్నాయి. అయ్యప్ప దీక్ష ఈ నెలలో ప్రారంభమై మకర సంక్రాంతి వరకు కొనసాగుతుంది. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని పేరు. కార్తీక మాసమునకు సమానమైన మాసము, విష్ణుదేవునికంటే సమానమైన దేవుడు, వేదములకు సమానమైన శాస్త్రములు, గంగకంటే పుణ్యప్రథములైన తీర్థములు లేవన్నది పురాణ వచనం. కార్తీక మాసము అత్యంత పవిత్రమైంది. మహిమాన్వితమైంది. శివ కేశవులకి ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో దేశం నలుమూలలా ఉన్న ఆలయాలలో రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర పూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి అభీష్టాలను తీరుస్తాడు అందుకే ఆ స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది. 'అభిషేక ప్రియః శివః' శివునికి అలంకారాలతో రాజోపచారములతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడ్ని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతి చెందుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలగ చేస్తుంది. ఈ మాసంలో శివార్చన చేసినవారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని శ్రీవృక్ష పత్రములతో (బిల్వదళములు) పూజించిన స్వర్గమున లక్ష సంవత్సరములు జీవించును. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండురూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతి, కుడి భాగాన పరమేశ్వర రూపంగా అర్ధ నారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయం ఈ ప్రదోషకాలంగా చెప్పబడింది. ప్రదోషకాలంలో శివారాధన, శివదర్శనంచేసుకుంటే శివుని అనుగ్రహానికి పాత్రులగుదురు. శివాలయములో ప్రార్థన, లింగార్చన, బిల్వార్చన వంటి పుణ్య కార్యములు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. అష్టోత్తర లింగార్చన, మహా లింగార్చన, సహస్ర లింగార్చన ఉత్తమోత్తమమైన అర్చన. ఈ మాసంలో ఈ అర్చనలు చేస్తే సంవత్సర మొత్తం చేసిన ఫలాన్నిస్తాయి. తులసి దళాలతో శ్రీ మహావిష్ణుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం అని శాస్త్ర వచనం. ఈ మాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడతాడు. 'కార్తీక దామోదర ప్రీత్యర్థం' అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. సత్యనారాయణ వ్రతం, విష్ణు సహస్రనామ పారాయణ, రుద్రాభిషేకాలు చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈ మాసం ఉత్కృష్టమైంది. కార్తిక మాసంలో ఏమంత్ర దీక్ష తీసుకున్నా మంచి ఫలితాలను ఇస్తుందని శాస్త్ర వచనం. 'కార్తిక పురాణం' రోజుకో అధ్యాయం పారాయణ చేయడం శుభకరం. ఈ మాసం మొదటినుండి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం. కార్తీక నదీ స్నాన విషయంలో ఆరోగ్య సూత్రం కూడా ఇమిడి ఉంది. నదీ జలాలు కొండలలోను, కోనలలోను, చెట్టు పుట్టలను తాకుతూ ప్రవహిస్తాయి. అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది. ఈ మాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నానం చేసి తులసి కోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరాను గ్రహంతో సౌభాగ్యాన్ని, సకల శుభాలను పొందుతారు. మాసమంతా స్నాన విధిని పాటించలేని వారు పుణ్య తిథులలోనైనా స్నానం ఆచరించాలి. కార్తీక మాసం మొదలునుండే 'ఆకాశదీపం' ప్రారంభమవుతుంది. ఉభయ సంధ్యలలో గృహమందు, పూజామందిరంలోను, తులసి సన్నిధిలోను, ఆలయములలో దీపారాధన, ఇహ, పర సౌఖ్యాలను కలగచేస్తుంది. ఈ మాసం దీపారాధనకి ప్రశస్త్యం. దీపదానమందు ఆవునెయ్యి ఉత్తమం. మంచి నూనె మధ్యమము. ఏకాదశి అత్యంత విశేషమైనది. 'ఉత్థానైకాదశి' కార్తీక శుద్ధ ద్వాదశి కార్తీక పౌర్ణమి లాంటి దినాలు ప్రశస్తమైనవి.

# నిజాం సర్కార్ కు ఎదురొడ్డి పోరాడిన యోధుడు కొమరం భీమ్ -నేడు ఆదివాసీ వీరుడు కొమరం భీమ్ జయంతి




జల్, జంగల్, జమీన్ అంటూ నిజాం పాలకులకు ఎదురొడ్డి పోరాటం సాగించిన యోధుడు.. గిరిజన హక్కుల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు కొమురం భీమ్. ఆదివాసీ ఉద్యమాల్లో చాలా కాలంగా లేవనెత్తిన ప్రసిద్ధ నినాదం జల్ జంగల్ జమీన్ మొట్టమొదట ఈ నినాదం చేసింది కొమరం భీమ్. నిజాంల పాలనలో ఉన్న హైదరాబాద్ రాజ్యానికి చెందిన గోండు తెగకు చెందిన యోధుడు ఆయన.

భీమ్ తన తెగ హక్కుల కోసం బ్రిటిష్, నిజాం రాజులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి చివరకు ప్రాణాలర్పించిన అమరవీరుడు. కొమురం భీమ్ హైదరాబాదు విముక్తి కోసం అసఫ్ జహి రాజ వంశానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు. ఈయన ఆదిలాబాద్ అడవులలో, గోండు ఆదివాసుల కుటుంబంలో జన్మించారు. గిరిజన గోండు తెగకు చెందిన కొమరం చిన్నూ-సోంబారు దంపతులకు ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో కొమరం భీమ్ 22 అక్టోబర్ 1901 సంవత్సరంలో జన్మించాడు. పదిహేనేళ్ల వయుసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం కుటుంబం కరిమెర ప్రాంతంలోని సర్ధాపూర్‌కు వలస వెళ్లింది. కొమరం బీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడు. అతను అడవిని జీవనోపాధిగా చేసుకొని, అన్ని రకాల నిజాం అధికారాలను (అనగా న్యాయస్థానాలు, చట్టాలు) తోసిపుచ్చాడు. అతను నిజాం నవాబ్ యొక్క సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించి వీరమరణం పొందాడు. భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మక మైనవి. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీము 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయాడు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగవుని నిన దిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు. భీం కుటుంబం పదిహేడేళ్ళ వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా కరిమెర ప్రాంతంలోని సర్దాపూర్ కు వలస వెళ్లింది. అక్కడ వాళ్ళు సాగుచేసుకుంటున్న భూమిని సిద్దిఖీ అన్న జమీందారు ఆక్రమించుకోవడంతో ఆవేశం పట్టలేని భీమ్ అతన్ని హతమార్చి అస్సాం వెళ్ళిపోయాడు. అక్కడ ఐదేళ్ళపాటు కాఫీ, తేయాకు తోటల్లో పనిచేస్తూ గడిపిన భీమ్ తిరిగి కరిమెర చేరుకున్నాడు. నిజాం నవాబు పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా గిరిజనులను ఒక్కతాటిపై నడిపించి ఉద్యమించాడు. ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలు మరియు జోడేఘాట్ గుట్టలు కేంద్రంగా నిజాం నవాబు పై గెరిల్లా పోరాటాన్ని కొనసాగించాడు. కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో నిజాం సైన్యం 1940 అక్టోబర్ 19 న జోడేఘాట్ అడవుల్లోని కొమురం భీమ్ స్థావరాన్ని ముట్టడించి భీమ్ ని హతమార్చాయి. నిజాం సైన్యంమీద, అటవీ సిబ్బంది పైనా కొమరం కొదవు సింహం లా గర్జించాడు. కుర్దు పటేల్ అనే నమ్మక ద్రోహి సమాచారంతో, అర్ధ రాత్రిపూట కొమరం స్థావరాలను సైన్యం చుట్టుముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 19 న, అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీమ్ వీరమరణం పొందాడు. అప్పటి నుంచీ ఆ తిథి రోజునే కొమురం వర్ధంతి జరుపుకోవడం ఆదివాసీల ఆనవాయితీగా వస్తుంది. గిరిజన హక్కులు, మనుగడ కోసం పోరాటం సాగించిన కొమరం భీమ్ ఇప్పటికీ తమ ప్రాంతంలోని గోండులచే గౌరవించబడే ఒక ఉద్యమ వీరుడు. యావత్ భారతావని ప్రత్యేకంగా కొలుచుకునే స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన గుర్తుగా ఆసిఫాబాద్ జిల్లాకు కొమరం భీమ్ జిల్లా అని పేరు పెట్టి గౌరవించారు.

# స్క్రాప్ గోదాం లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ పాతబస్తీ బహదూర్ పురా చౌరస్తా వద్ద ఓ స్క్రాప్ గోదాం లో అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న బహదూర్పుర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజెన్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చే లోపే గోదాం లోని స్క్రాప్ సామగ్రి పూర్తిగా దగ్ధమయింది. ఓ జీపు, ఓ కారు పూర్తిగా బూడిద అయ్యాయి. ఈ ఘటనలో కామాటిపుర పోలీసులు, బహదూర్పుర పోలీసులు, డిఆర్ఎఫ్ బృందాలు మరియు అగ్నిమాపక దళ సిబ్బంది పాల్గొన్నారు. కామాటిపుర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రేవంత్, కొండా మధ్య కాంప్రమైజ్...



హైదరాబాద్, అక్టోబరు 21,ఇటీవల దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం నెలకొంది. ఇది చినికి చినికి గాలి వాన లాగా మారింది. ఆ తర్వాత కొండ సురేఖ ప్రైవేట్ ఓఎస్డీ సుమంత్ పై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అతడిని తొలగించింది. అంతేకాదు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ ఫిర్యాదు మేరకు కేసు కూడా నమోదయింది. సిమెంట్ కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు మేరకు అతడిని అదుపులో తీసుకోవడానికి వెళ్లిన పోలీసులను సురేఖ కుమార్తె సుస్మిత ప్రతిఘటించింది. దీంతో పోలీసులు వెనక్కి వెళ్ళక తప్పలేదు. ఇదంతా కూడా మీడియాలో ప్రముఖంగా రావడంతో అధికార పార్టీపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. దీనికి తోడు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ఓ వ్యక్తి తుపాకీ పట్టి బెదిరించాడని.. డబ్బుల వ్యవహారంలో పంచాయతీ వచ్చిందని సాక్షాత్తు మంత్రి కుమార్తె ఆరోపించడంతో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఇది ఒక ఆయుధం లాగా మారింది. మేడారం అభివృద్ధి పనుల విషయంలో ఓ మంత్రి అందులో వేలు పెట్టారని.. దేవదాయ శాఖ మంత్రి కి కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపించాయి. దీంతో అభివృద్ధి పనులపై జరుగుతున్న సమీక్షకు సురేఖ హాజరు కాలేదు. మంత్రివర్గ సమావేశానికి కూడా ఆమె దూరంగా ఉన్నారు. దీంతో ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారని ప్రచారం జరిగింది. దీనికి తోడు సురేఖ ఇంటి వద్ద పోలీసు భద్రతను తగ్గించడంతో పై ఆరోపణలకు మరిత బలం చేకూరింది. ఈ నేపథ్యంలోనే సుస్మిత, సురేఖతో భట్టి విక్రమార్క, మీనాక్షి నటరాజన్ చాలాసేపు మాట్లాడారు. ఆ తర్వాత ఒకరోజు గ్యాప్ తోనే కొండ మురళి, కొండ సురేఖ దంపతులు జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి ఇంటికి వచ్చారు. ఆ సమయంలో భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు అక్కడే ఉన్నారు.. సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపిన నేపథ్యంలో.. కొండ దంపతులు ముఖ్యమంత్రిని కలవడం చర్చనీయాశంగా మారింది. మరోవైపు కొండ మురళి కూడా ఆ మధ్య విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి పై ఒక్క విమర్శ కూడా చేయలేదు. పైగా తనకు ఎమ్మెల్సీ ఇస్తారని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని.. ముఖ్యమంత్రి మీద తనకు ప్రగాఢమైన నమ్మకం ఉందని మురళి పేర్కొన్నారు. ఈ పరిణామాలు మొత్తం ఇటీవల కాలంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల ముందు ఇదంతా చేరడంతో ఒక రకంగా అధికార పార్టీ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నది. నష్ట నివారణ చర్యలలో భాగంగా పార్టీ నాయకత్వం రంగంలోకి దిగడంతో కొండా దంపతులు మెత్తబడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రితో సంధికి ఓకే చెప్పినట్టు సమాచారం. ఫలితంగా దీపావళి రోజు ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి మాట్లాడారని.. ఇక వివాదం ముగిసినట్టేనని తెలుస్తోంది.

## ఒక్కో షాపుకు 400 దరఖాస్తులు

## 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు

హైదరాబాద్, అక్టోబరు 21, తెలంగాణ రాష్ట్రంలోని మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుదారులు పోటెత్తడంతో ఎక్సైజ్ శాఖకు ఊహించని ఆదాయం సమకూరింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం రెండు వేల ఆరు వందల ఇరవై మద్యం దుకాణాల కోసం 89,344 దరఖాస్తులు అందినట్లు అధికారులు ఆదివారం నాడు అధికారికంగా ప్రకటించారు. నిజానికి.. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారం నాటికే ముగియాల్సి ఉంది. ఆఖరు రోజున బీసీ రిజర్వేషన్ల కోసం ఓబిసి జేఏసీ బంద్‌కు పిలుపునివ్వడంతో.. దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గడువును పొడిగించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత సంవత్సరంలో కూడా చివరి రోజున దాదాపు యాభై వేల దరఖాస్తులు వచ్చిన విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్.. దరఖాస్తు గడువును ఈ నెల అక్టోబర్ 23వ తేదీ వరకు పెంచుతున్నట్లు తెలియజేశారు. మద్యం దుకాణాల నిర్వాహకుల ఎంపిక ఈ నెల అక్టోబర్ 27వ తేదీన లాటరీ పద్ధతిలో జరుగుతుందని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలోని మద్యం దుకాణాలకు విపరీతమైన గిరాకీ కనిపించింది.

# క్లౌడ్ స్టోరేజ్ సేఫ్టీ ఎంత

హైదరాబాద్, అక్టోబరు 21 నేటి డిజిటల్ యుగంలో, ప్రతి ఒక్కరికీ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, యాప్ డేటా పుష్కలంగా ఉంటాయి. అయితే, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లలో పరిమిత స్టోరేజ్ కారణంగా.. ప్రతిదీ ఒకే చోట నిల్వ చేయడం అసాధ్యం. క్లౌడ్ స్టోరేజ్ ఆధునిక, సురక్షితమైన పరిష్కారంగా ఉద్భవించింది. క్లౌడ్ స్టోరేజ్ అంటే మీ డిజిటల్ ఫైల్‌లను ఇంటర్నెట్ ద్వారా రిమోట్ సర్వర్‌లో నిల్వ చేయడం. దీని అర్థం మీ ఫోటోలు, వీడియోలు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లో కాకుండా కంపెనీ డేటా సెంటర్‌లో నిల్వ చేయడం. ఈ డేటా సెంటర్ వేలకొద్దీ శక్తివంతమైన కంప్యూటర్లు, సర్వర్‌లతో రూపొందించడం జరిగింది. ఇవి మీ డేటాను సురక్షితంగా ఉంచుతూ 24 గంటలూ పనిచేస్తాయి. మీరు గూగల్ డ్రైవ్, ఐక్లౌడ్, డ్రాప్ బాక్స్ వంటి క్లౌడ్ సేవను ఉపయోగించినప్పుడు, మీ ఫైల్ ఇంటర్నెట్ ద్వారా ఆ కంపెనీ సర్వర్‌లకు వెళుతుందు. అక్కడ, ఫైల్ చిన్న డేటా బ్లాక్‌లుగా విభజించబడి బహుళ సర్వర్‌లలో నిల్వ చేయడం జరుగుతుంది. ఒక సర్వర్ సాంకేతిక వైఫల్యాన్ని ఎదుర్కొంటే, మీ డేటాను మరొక సర్వర్ నుండి సులభంగా తిరిగి పొందగలిగేలా ఇది పని చేస్తుంది. దీనిని డేటా రిడెండెన్సీ అంటారు. తరువాత, మీరు అదే ఫైల్‌ను మళ్ళీ తెరిచినప్పుడు, సిస్టమ్ ఈ డేటా బ్లాక్‌లన్నింటినీ కలిపి మీకు పూర్తి ఫైల్‌ను చూపుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు కొన్ని సెకన్లు పడుతుంది. మీ ఫైల్ అక్కడే ఉన్నట్లు, క్లౌడ్‌లో సురక్షితంగా ఉన్నట్లు మీకు అనిపిస్తుంది. క్లౌడ్ కంపెనీలు తమ సర్వర్లలో నిల్వ చేసిన డేటాను ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ఉపయోగించి రక్షిస్తాయి. దీని అర్థం మీ ఫైల్‌లు కోడెడ్ రూపంలో నిల్వ చేయడం జరుగుతుంది. వీటిని తెలియని వారు చదవలేరు. యాక్సెస్ చేయలేరు. లాగిన్ ఆధారాలు, యాక్సెస్ అనుమతులు ఉన్న వినియోగదారులు మాత్రమే ఫైల్‌లను తెరవగలరు. అదనంగా, కంపెనీలు బహుళ-పొర భద్రత, ఫైర్‌వాల్‌లు, సాధారణ బ్యాకప్ వ్యవస్థలను ఉపయోగించి డేటా హ్యాకింగ్ లేదా నష్టం నుండి రక్షించినట్లు నిర్ధారించుకుంటాయి. వేగవంతమైన, నమ్మదగిన సేవలను అందించడానికి క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో తమ డేటా సెంటర్లను నిర్మించారు. ఉదాహరణకు, గూగుల్ అమెరికా, సింగపూర్, ఐర్లాండ్, భారతదేశం వంటి దేశాలలో డేటా సెంటర్లను కలిగి ఉంది. అదేవిధంగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్ కూడా వారి స్వంత విస్తారమైన సర్వర్ నెట్‌వర్క్‌లను కలిగి ఉన్నాయి.

ఇవి 24 గంటలూ డేటాను నిల్వ చేసి నిర్వహిస్తాయి. క్లౌడ్ స్టోరేజ్ అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే మీరు మీ పరికరంలో డేటా స్టోరేజ్ ఖాళీ చేయవలసిన అవసరం లేదు. మీరు మీ ఫైల్‌లను ఎక్కడి నుండైనా యాక్సెస్ చేయవచ్చు. మీరు మీ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా మీ ల్యాప్‌టాప్ క్రాష్ అయినా, మీ డేటా ఇంటర్నెట్‌లో సురక్షితంగా ఉంటుంది.

# దీపావళి వెలుగుల వెనుక చీకట్లు

హైదరాబాద్, అక్టోబరు 21, దీపావళి పండుగ సందర్భంగా టపాసుల వల్ల జరిగిన ప్రమాదాలు హైదరాబాద్ నగరంలో విషాదాన్ని నింపాయి. పండుగ రోజున చిన్నా పెద్దా తేడా లేకుండా ఆనందంగా క్రాకర్స్ కాల్చినా.. వాటి నుంచి వెలువడిన నిప్పు రవ్వలు, పేలుడు శకలాలు తగిలి చాలా మంది కంటి చూపు ప్రమాదంలో పడింది. దీని కారణంగా నగరంలోని ప్రముఖ సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి బాధితులు భారీగా క్యూ కట్టారు. దీపావళి రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఒక్క సరోజినీ కంటి ఆసుపత్రిలోనే దాదాపు 47 మంది బాధితులు చికిత్స కోసం చేరారు. ఈ దురదృష్టకర ఘటనల్లో గాయపడిన వారిలో 18 మంది చిన్నారులు ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఆసుపత్రిలో చేరిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని.. వారికి చూపు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. నగరంలో పలుచోట్ల టపాసులు చేతిలోనే పేలడం, కళ్లలో ముక్కలు పడడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుత బాధితులకు తగిన చికిత్స అందిస్తున్నామని, ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్న నేపథ్యంలో అదనంగా ఎన్ని కేసులు వచ్చినా చికిత్స అందించడానికి పూర్తి సన్నాహాలు చేశామని డాక్టర్లు వెల్లడించారు. సరోజినీ ఆసుపత్రి కాకుండా.. గాయపడిన మరికొందరు బాధితులు చికిత్స కోసం నగరంలోని పలు ప్రైవేటు కంటి ఆసుపత్రులను కూడా ఆశ్రయిస్తున్నారు. టపాసుల కారణంగా జరిగే గాయాల్లో కంటి చూపు కోల్పోవడం అత్యంత ప్రమాదకరమైన అంశం కాబట్టి ప్రజలు బాణసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా, రక్షణ కళ్ళద్దాలు ధరించడం, టపాసులు కాల్చేటప్పుడు పిల్లలను పెద్దల పర్యవేక్షణలో మాత్రమే ఉంచడం వంటి నివారణ చర్యలు పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. క్రాకర్స్ పేల్చే సమయంలో నీటికి కూడా అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

# ట్రంప్ కు వ్యతిరేకంగా ఆగ్రహజ్వాలలు

# సంస్కరణల పేరుతో సంక్షోభంలోకి..

వాషింగ్టన్ అక్టోబరు 21,అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపటి పది నెలలు కావస్తోంది. ట్రంప్ 2.0 పాలనలో తీసుకుంటున్న నిర్ణయాలన్నీ వివాదాస్పదమవుతున్నాయి. అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. వాటిని సాకారం చేసేందుకు తన పరిధి మించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. దేశ రాజకీయ దిశను ఒక్కసారిగా మార్చుతున్నాయి. ప్రధానంగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల వరద, పరిపాలనా సంస్కరణల పేరిట జరుగుతున్న భారీ ఉద్యోగాల తొలగింపులు, వలస విధానాల్లో కఠిన మార్పులు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రగిలించాయి. ఈ నేపథ్యంలో ట్రంప్‌పై అమెరికాలోనే తిరుగుబాటు మొదలైంది. అక్టోబర్ 18న దేశవ్యాప్తంగా 'నో కింగ్స్' పేరుతో జరిగిన భారీ నిరసనలు, అమెరికా ప్రజాస్వామ్యంలో ప్రజల అసహనానికి ప్రతిబింబంగా నిలిచాయి. 50 రాష్ట్రాల్లో సుమారు 2,500 ప్రదేశాల్లో జరిగిన ఈ ఆందోళనల్లో విస్తార ప్రజాభాగస్వామ్యం కనిపించింది.ట్రంప్ నిర్వహిస్తున్న పరిపాలన పునర్‌వ్యవస్థీకరణలో సామాజిక, లైంగిక, వలస అంశాలు ప్రధానాస్థానంలో నిలిచాయి. ట్రాన్స్ జెండర్ రక్షణల సడలింపులు, పౌరసత్వ నియమాల కొత్త ముసాయిదాలు, వలసదారుల సోదాలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'డోజ్' కమిటీ చర్యల ఫలితంగానే వేలాది ప్రభుత్వ ఉద్యోగులు తొలగించబడ్డారని మీడియా వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి పరిణామాలు సామాజిక ఆందోళనలకు కారణమవగా, నిరసనకారులను అడ్డుకునేందుకు జాతీయ బలగాలను రాష్ట్రాల్లో మోహరించడం విమర్శలకు దారితీసింది. ఇది ట్రంప్ నియంత్రణశైలిని 'నిరంకుశ పాలన'గా పేర్కొనడానికి నిరసనకారులకు మరింత బలం ఇచ్చింది.జూన్ నెలలో వాషింగ్టన్‌లో జరిగిన సైనిక పరేడ్ నేపథ్యంతో ట్రంప్ విధానాలకు వ్యతిరేక నిరసనలు మరింత పెరిగాయి. లక్షలాది మంది రోడ్లపైకి వచ్చి 'ప్రజాస్వామ్యంలో రాజులు లేరు' అనే నినాదంతో గళమెత్తారు. సెనెట్ నేత చక్ షూమర్, కాంగ్రెస్ సభ్యుడు బెర్నీ సాండెర్స్‌లతోపాటు పలువురు రాజకీయనాయకులు, కార్యకర్తలు ఆందోళనల్లో పాల్గొన్నారు. ఈ ఉద్యమం కేవలం పార్టీ పరిమితికి మించి, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంగా మారింది.ఇదిలా ఉంటే మూడు వారాలుగా ప్రభుత్వ షట్‌డౌన్ కొనసాగుతోంది. అనేక శాఖలు మూతపడడం, లక్షలమంది ఉద్యోగులు జీతాలు లేక ఇబ్బందులు పడటం దేశవ్యాప్తంగా అసహనాన్ని పెంచింది. పరిపాలన స్థబ్దతను ప్రజలు ట్రంప్ విధానాల నేరుగా ఫలితమని భావిస్తున్నారు. ఇదే అసంతృప్తి 'నో కింగ్స్' నిరసనలను మరింత వ్యాప్తి చేయడానికి దోహదమైంది.వైట్ హౌస్ ఎన్నడూ లేని విధంగా రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తోంది. రిపబ్లికన్ మద్దతుదారులు నిరసనకారులను 'అమెరికా వ్యతిరేక వర్గాలు'గా అభివర్ణిస్తుండగా, అధ్యక్షుడు ట్రంప్ మాత్రం నేను రాజును కాదు, ఎన్నికైన నాయకుణ్ని మాత్రమే' అని వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్య నిరసనలను ఆపలేకపోయింది. పలురాష్ట్ర గవర్నర్లు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ జాతీయ బలగాలను సిద్ధంగా ఉంచారు. నిరసనకారుల పంచిన ఆన్‌లైన్ పత్రికలలో, అమెరికా రాజ్యాంగ విలువలను కాపాడటం తమ ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.ప్రస్తుతం అమెరికా 'ప్రజాస్వామ్యం వర్సెస్ వ్యక్తి ఆధిపత్యం' అనే చర్చలో చిక్కుకుపోయినదని విశ్లేషకులు చెబుతున్నారు. ట్రంప్ సంస్కరణలు ఎక్కువగా వ్యక్తిస్వేచ్ఛల ఖాతాలో భారం పెడుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.'నో కింగ్స్' ఉద్యమంాత్కాలిక నిరసనకాక, ప్రజా స్వరాన్ని మళ్లీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నంగా కనిపిస్తోంది.

# రూ.100 కోట్ల భూమి కబ్జా..

# సర్కార్ భూమిపై కన్నేసిన 'కన్నింగ్ బ్రదర్స్'

హైదరాబాద్, అక్టోబరు 21, హైదరాబాద్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులు సృష్టించారు. రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా.. టీడీఆర్ రూపంలో రూ.20 కోట్ల నష్టపరిహారం కూడా పొందారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలోని ఖాజాగూడ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులను సృష్టించి.. ఏకంగా రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా నష్టపరిహారం కింద టీడీఆర్ (బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులు) కూడా పొందిన భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ భూ ఆక్రమణ కుట్ర ఖాజాగూడలోని సర్వే నంబర్ 25, 27 లను కేంద్రంగా జరిగింది. సర్వే నం. 25లో సిరిగాని మల్లయ్యకు చెందిన 2.23 ఎకరాల (103 గుంటలు) పట్టా భూమిని 1990లో కర్ణకోట చంద్రమ్మ కొనుగోలు చేశారు. 2000 సంవత్సరంలో చంద్రమ్మ, ఆమె కుమారులు గోపాల్, శంకర్, అనంతరాజు ఆ స్థలాన్ని ఒక స్థిరాస్తి సంస్థకు విక్రయించారు.అయితే.. ఆ స్థలానికి పక్కనే ఉన్న సర్వే నం. 27లో ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసిన కర్ణకోట సోదరులు, తాము విక్రయించిన భూమి పరిమాణానికి సరిసమానంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తమ పేరుతో ఉన్నట్టుగా నకిలీ రికార్డులు సృష్టించారు. ఆ నకిలీ రికార్డులను ఉపయోగించి 2006లో ఆ స్థలాన్ని పీపీఆర్ యాదవ్, పీవీ రమణ యాదవ్, పీఎన్వీ వంశీధర్, ఎస్వీ సంజీవ రెడ్డిలకు విక్రయించారు. ఆ తర్వాత అందులోని కొంత భాగాన్ని (51 గుంటలు) వంశీధర్, సంజీవరెడ్డిల నుంచి తిరిగి ఆ ముగ్గురు సోదరులు కొనుగోలు చేశారు.ఆక్రమణదారుల దుశ్చర్య ఇక్కడితో ఆగలేదు. ఖాజాగూడ చెరువు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు అభివృద్ధి చేసిన 100 అడుగుల లింకు రోడ్డు ఈ ప్రభుత్వ భూమి మీదుగా వెళ్లింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా తీసుకుని కర్ణకోట సోదరులు తమ ఆధీనంలో ఉన్నట్లు సృష్టించిన ఈ ప్రభుత్వ భూమికి నష్టపరిహారం డిమాండ్ చేశారు. బల్దియా (జీహెచ్ఎంసీ) అధికారులు లింకు డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే వారికి అనుకూలంగా వ్యవహరించి 2,611 గజాల స్థలానికి దాదాపు రూ. 20 కోట్ల విలువైన టీడీఆర్‌ను మంజూరు చేశారు. రోడ్డు కోసం ఇచ్చిన భూమి మినహా, సర్వే నం. 27లో ఇంకా సుమారు 30 గుంటల ప్రభుత్వ భూమి మిగిలి ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఈ ఆక్రమణదారులు 2021లో ఈ భూమిని బ్లూ ఐరిష్ అనే సంస్థకు అప్పగించి అభివృద్ధి ఒప్పందం చేసుకున్నారు. తాజాగా ఈ నెల 1వ తేదీన కర్ణకోట సోదరులు, బ్లూ ఐరిష్ సంస్థ తిరిగి ఈ స్థలాన్ని బీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించాయి. ఆ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ వెంటనే రేకులతో కంచె ఏర్పాటు చేసి లోపల గదులు కూడా నిర్మించి పూర్తిస్థాయి కబ్జాకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ అక్రమాలపై ప్రభుత్వం, సంబంధిత రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# బీసీ ఉద్యమానికి అండగా...

# వ్యూహం రచిస్తున్న బీఆర్ఎస్




హైదరాబాద్, అక్టోబరు 21, తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఆ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ. అయితే.. అప్పటి పేరు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్). ఇప్పుడది బీఆర్ఎస్. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ ప్రజలను ముందుండి నడిపించింది. చివరకు ప్రజల కలలు నెరవేరి స్వరాష్ట్ర కల సాకారమైంది. ఆ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి అప్రతిహతంగా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొన్నా ళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్న గులాబీ శ్రేణు లు తాజాగా బీసీ కోటా ఉద్యమం తెరమీదకు వచ్చిన తర్వాత మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నది. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించి వచ్చే ఎన్నికల్లో విజ యానికి బాటలు వేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థుల సమస్యలు, కోల్పోతున్న నదీ జలాల హక్కుల వైఫల్యాలను తిరిగి ప్రజలకు వివరించాలని, తద్వారా మళ్లీ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నది. కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా ఉద్యమాల రూపంలో తిరిగి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణను రూపొందిస్తుంది. తద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని చూస్తున్నది.నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి టీఆర్ఎస్ (ప్రసుతం బీఆర్ఎస్) ఆవిర్భావానికి కారణమైంది. ప్రజల ఆశ లు, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే నినాదాలతో ప్రారంభమైన ఆ ఉద్యమం ఒక పార్టీని మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బీఆర్ఎస్ అధికారానికి దూరమైనా, ప్రజాఉద్యమాల ద్వారా మళ్లీ ప్రజల నాడిని తాకే ప్రయత్నం చేస్తోంది. దానికి బీసీ ఉద్య మం వేదిక కానున్నది. బీసీ ఉద్యమం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నది.రిజర్వేషన్, ప్రాతినిధ్యం, కుల గణన వంటి అంశాలపై బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తి ఒక కొత్త సామాజిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. ఈ పరిణామాలను సానుకూల దిశగా మల్చుచుకునే అవకాశం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వచ్చింది. గతంలో ఉద్యమాలను ముందుండి నడిపించిన అనుభవం బీఆర్ఎస్ పార్టీకి ఒక మార్గదర్శకంలా ఉపయోగపడుతుంది. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటం ద్వారా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ఏకం చేసింది. ఇప్పుడు బీసీల హక్కుల కోసం ఉద్యమం కూడా అదే వైఖరిని అవలంబించనున్నది.సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టాక బీసీ కోటా అమలుకు బిల్లు చేసింది. ఆ చట్ట సవరణ చేయడంలో బీజేపీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది. కోటా అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీసీలు భావిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో గందరగోళం, నిబంధనల అమలులో తడబాటు, రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం.. బీసీ వర్గాల్లో తీవ్రమైన అసంతృప్తి వచ్చింది.ఆ రెండు పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నది. మళ్లీ రాజకీయంగా పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గాల అసంతృప్తిని మద్దతుగా మార్చడం, ప్రజా సమస్యలను తన ప్రత్యేక గుర్తింపుగా ప్రజల ముందుకు తీసుకురావడమే ప్రధాన వ్యూహంగా అడుగులు వేస్తుందిస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉంది. ఈ అభిప్రాయం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నది. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల అమలుకు పలు ప్రయత్నాలు చేసింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపింది. తర్వాత పరిణామాల్లో కోటా అమలు పెండింగ్‌లో పడింది. ఆ పార్టీ మొదటి నుంచీ బీసీలకు ప్రాధాన్యమిస్తూ వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాతినిధ్యం కల్పించడం, బీసీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి నిర్ణయాలు బీసీల్లో ఆ పార్టీకి విశ్వసనీయతను పెంచాయి.బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చాక రాష్ట్రంలో మరోసారి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కులగణన, రిజర్వేషన్ పరిమితులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి నేపథ్యంలో బీసీ సమాజం తిరిగి బీఆర్ఎస్ వైపు చూడే అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కొత్త ఆయుధాలుగా మార్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి.గతంలో బీసీలకు ప్రత్యేక గుర్తింపు, పథకాలు, రాజకీయ అవకాశాలు ఇచ్చిన పార్టీగా బీఆర్ఎస్ తన బలాన్ని మళ్లీ గుర్తు చేయాలనే యత్నంలో ఉంది. బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం సామాజిక డిమాండ్ మాత్రమే కాకుండా బీఆర్ఎస్ రాజకీయ పునరుద్ధరణకు దారితీయగల అవకాశంగా మారింది. ఈ అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుతెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రస్తుతం ఒక స్పష్టమైన వ్యూహాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. కేవలం ఎన్నికల సమయం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకుని, పరిష్కారానికి గళమెత్తడం, సామాజిక ఉద్యమాలను పార్టీ బలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రజల ఆవేదనను సానుకూలంగా మార్చుకుంటూ మళ్లీ ప్రజల మద్దతు పొందే అవకాశాన్ని పెంచే ప్రయత్నం చేస్తుంది.దీంతోపాటు పాలక పక్షాల వైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్ని వర్గాల అసంతృప్తి బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతున్నాయి. ప్రజాఉద్యమాల నుంచి వచ్చిన సామాజిక చైతన్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని, కేడర్‌ను ఉత్సాహపరిచి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గులాబీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.

# ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రభుత్వ బడి

హైదరాబాద్, అక్టోబరు 21, తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల రాష్ట్రంలోనే తొలి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటోంది. నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యాలతో ఈ పాఠశాల అంతర్జాతీయ స్థాయిని తలపిస్తోంది. ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో ఇక్కడ చేరడం విశేషం.తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల నిలుస్తోంది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ' తెలంగాణ పబ్లిక్ స్కూల్ ' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటున్న ఈ పాఠశాల నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో పూర్తిస్థాయి ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తూ ఇంటర్నేషనల్ స్కూల్‌ను తలపిస్తోంది.ప్రతి మండలంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను టీపీఎస్‌లుగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా.. పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలో ఆరుట్ల, మంచాల పాఠశాలలను. నాగర్‌కర్నూల్ జిల్లాలో వంగూరు, పోల్కమ్‌పల్లి హైస్కూళ్లను ఎంపిక చేశారు. ఆరుట్ల పాఠశాల అభివృద్ధికి సోషల్ డెమోక్రటిక్ ఫోరమ్ (ఎస్‌డీఎఫ్) నుంచి దాదాపు రూ.3 కోట్లు విరాళంగా అందగా.. ఆ నిధులతో దాదాపు ఐదు ఎకరాల స్థలంలో నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి.తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు సెమీ రెసిడెన్షియల్ తరహాలో పనిచేస్తాయి. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తారు. నర్సరీలో చేరిన విద్యార్థులు పదో తరగతి లేదా ఇంటర్ వరకు ఇక్కడే చదువుకోవచ్చు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఇతర గ్రామాల విద్యార్థుల కోసం బస్సులు, నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు సమప్రాధాన్యం ఇస్తారు. సైన్స్, గణితం, ఆంగ్ల ల్యాబ్‌లు, అంతర్జాతీయ స్థాయి పాఠశాలల్లో ఉండే అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పిస్తున్నారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు ప్రత్యేక క్రీడా స్థలం ఏర్పాటు చేశారు.గత ఏడాది వరకు కేవలం 760 మంది విద్యార్థులు ఉన్న ఈ ప్రాంగణంలో.. టీపీఎస్ ప్రకటన ప్రభావంతో ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య దాదాపు 1,600కి పెరిగింది. కొత్తగా చేరిన వారిలో 80 శాతానికి పైగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుంచి వచ్చిన వారే కావడం విశేషం. సుమారు 80 మంది ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు కూడా ఇక్కడే చేరారు. ప్రస్తుతం మూడు బస్సులు కొనుగోలు చేయగా.. మరికొన్ని సమకూర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.టీపీఎస్‌లను తీర్చిదిద్దే బాధ్యతను ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌కు అప్పగించగా.. కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆరుట్ల పాఠశాలకు రూ.9.86 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు. ఉపాధి హామీ పథకం కింద కేవలం రూ.కోటి మాత్రమే విడుదలైంది. ప్రభుత్వం త్వరగా నిధులు విడుదల చేస్తే డైనింగ్ హాలు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తిచేయవచ్చని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కోరుతున్నారు. మిగిలిన మూడు పైలట్ పాఠశాలల నిర్మాణానికి కూడా ఆర్కిటెక్ట్‌లు డిజైన్లు రూపొందిస్తున్నారు.

# సీఎంగా ఆయనకే మద్దతు

# కానీ...స్థానిక ఎన్నికల్లో మాత్రం..

హైదరాబాద్, అక్టోబరు 21, బిసి రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఆగిపోయాయి. కానీ తెలంగాణ రాజకీయాలు మాత్రం హాట్ హాట్ గా సాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికలు. ఈ నియోజకవర్గంలో మొన్నటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ అనారోగ్యం వల్ల కన్నుమూశారు. దీంతో ఈ నియోజకవర్గంలో అనివార్యంగా ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉపఎన్నిక అటు భారత రాష్ట్ర సమితికి.. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా నిలిచింది. దీంతో రెండు పార్టీలు హోరా హోరీగా పోరాడుతున్నాయి. బిజెపి తన అభ్యర్థిని పోటీలో నిలిపినప్పటికీ.. ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను పోటీలో ఉంచింది. ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలను ఏప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన గెలుపుపై బలమైన నమ్మకంతో ఉన్నారు. నవీన్ యాదవ్ కు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మద్దతు పలికారు. దీంతో గెలుపు తనదేనని నవీన్ యాదవ్ చెబుతున్నారు. గెలుపు, ఓటముల విషయం పక్కన పెడితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంది? అక్కడి ఓటర్లు ఏమనుకుంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశం ఉంది.. ఈ అంశాలపై ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ అనే సంస్థ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలనే అంశంపై ప్రజలను అభిప్రాయం కోరితే 33.35% ఉంది సునీతకు జై కొట్టారు. నవీన్ యాదవ్ కు ఓటు వేస్తామని 49.55 శాతమంది చెప్పారు.. 12.5 శాతం మంది తెలియదు, చెప్పలేము అనే సమాధానం వెల్లడించారు..పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలను ప్రస్తావిస్తే.. రేవంత్ రెడ్డికి అనుకూలంగా 19.79 శాతం మంది, కెసిఆర్ కు అనుకూలంగా 67.70 శాతం మంది సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమని 12.5 శాత మంది సమాధానం చెప్పారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఎవరికి ఉందనే ప్రశ్నకు.. కాంగ్రెస్ పార్టీకి 18.75 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు.. గులాబీ పార్టీకి అనుకూలంగా 32.44 శాతం మంది, బిజెపికి 3.12 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమనే సమాధానాన్ని 12.5 మంది చెప్పారు..తెలంగాణ రాష్ట్రంలో తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలనే ప్రశ్నకు రేవంత్ రెడ్డికి అనుకూలంగా 20.3 శాతం మంది, కెసిఆర్ కు 66.66 శాతం మంది, బండి సంజయ్ కి 7.29 శాతం మంది, కిషన్ రెడ్డికి అనుకూలంగా 1.29 శాఖ మంత్రి అనుకూలంగా సమాధానం చెప్పారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీల వారీగా చూసుకుంటే కాంగ్రెస్ పార్టీకి 50.65 శాతం, గులాబీ పార్టీకి 32.46%, బీజేపీ కి 11.99 శాతం, హెచ్ వై సీ కి 1.03 శాతం, ఇతరులు 1.8%, నోటాకు 2.8 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు..మొత్తంగా ఈ సర్వేలో కేసీఆర్ పరిపాలన కాలంలో సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఇదే క్రమంలో మాగంటి సునీత పై సానుభూతి ఉన్నప్పటికీ.. ఎందుకనో ప్రజలు ఓటు వేయడానికి నిరాకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కాలంలో ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ.. నవీన్ యాదవ్ గతంలో పోటీ చేసి రెండుసార్లు ఓడిపోయిన నేపథ్యంలో సానుభూతి, సామాజిక సేవా కార్యక్రమాల వల్ల ఆయనను ప్రజలు ఆమోదిస్తున్నారు. ఆయన ఈ నియోజకవర్గంలో కులాలతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమయ్యారు. అనేక కార్యక్రమాలు చేపట్టారు.. వాస్తవానికి నవీన్ యాదవ్ కాకుండా మరొకరు గనుక పోటీలో ఉండి ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ ఓడిపోయేదని.. కేవలం ఆయన వ్యక్తిగత చరిష్మా వల్ల మాత్రమే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విశ్లేషకులు అంటున్నారు. స్థూలంగా నవీన్ యాదవ్ ఈ నియోజకవర్గంలో 30 నుంచి 36,000 వరకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించే అవకాశాలున్నట్టు ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ సంస్థ సర్వేలో తేలింది.

# పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 :** విధి నిర్వహణలో పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి కరుణాకర్,ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి హాజరై అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగాలకు వెనుకాడకుండా సేవలు అందించే పోలీసులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రజల రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు ఆచరించిన మార్గం స్ఫూర్తితో ప్రజల శ్రేయస్సుకు కృషి చేయాలని,చిత్తశుద్ధి, నీతి,నిజాయితీతో పని చేయాలని,పోలీసు అమరుల త్యాగాలు మరువలేమని,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.పోలీసు అమరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,వారికి ఎలాంటి సమస్య రాకుండా అండగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి (అడ్మిన్) శ్రీనివాస్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్,ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్,ఏఓ శ్రీనివాస్,ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు,ఆర్ ఎస్సై లు,సిపిఓ,స్పెషల్ పార్టీ,ఏ.ఆర్.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులు పెట్టేందుకు వ్యాపార వర్గాలను ఆహ్వానించేందకు దుబాయ్ వెళ్లిన పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 :** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు దుబాయ్‌లో ప్రముఖ పెట్టుబడిదారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల,పెద్దపల్లి జిల్లాలు పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమైన ప్రాంతాలని వివరించారు.బొగ్గు, విద్యుత్,రైల్వే,రోడ్లు వంటి మౌలిక వసతులు ఉన్న ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు.అలాగే గనులు,ఇన్ఫ్రాస్ట్రక్చర్, విద్యుత్ ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్,ఎడ్యుకేషన్ మరియు హెల్త్ సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ వ్యాపార వర్గాలను ఆహ్వానించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టు బడిదారులతో సహకారం కొనసాగిస్తామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

పెద్దపల్లి ఎంపీ కార్యాలయం ఉన్న పెట్టు బడిదారులతో సహకారం కొనసాగిస్తామని ఎంపీ వంశీ కృష్ణ తెలిపారు.

# పోలీస్ సిబ్బంది తో దీపావళి జరుపుకున్న ఎస్.ఎస్.ఎస్ యువసేన సభ్యులు




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 21:** దీపావళి పండుగను పురస్కరించుకుని ఎస్.ఎస్.ఎస్ యువసేన వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి నాచారం పోలీస్ స్టేషన్ సిబ్బందికి మిఠాయిలు, టపాకాయలు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందికి మన సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. వారి సేవలు దేశానికి పునాదుల వంటివి అని తెలిపారు. సమాజం సురక్షితంగా ఉందంటే ఆది పోలీసుల కృషి అన్నారు.

ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడాల రాజా రెడ్డి, ఇంటెలెక్చువల్ ఫోరమ్ జేఏసీ కన్వీనర్ రాంబాబు,ఎస్ ఎస్ ఎస్ యూవసేన సభ్యులు ముసుకుల లోకేందర్ రెడ్డి, మహేష్, లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీవన్, సాయి ప్రసాద్, విజయ్ సింగ్, అరెల్లా శ్రీధర్, శ్రీకాంత్, అక్షంత్ పడాల, రాజు, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత గేమ్ ప్లాన్ ...

హైదరాబాద్, అక్టోబరు 21, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీలు రోడ్ల మీదికి వచ్చాయి. తెలంగాణ మొత్తాన్ని శనివారం బందుపెట్టాయి. పెట్రోల్ బంకులు ఓపెన్ చేసిన సరే రాజకీయ పార్టీలు ఊరుకోలేదు. రాళ్లతో, కర్రలతో దాడులు చేశాయి. కాంగ్రెస్ నుంచి మొదలు పెడితే కమ్యూనిస్టుల వరకు అందరు నాయకులు రోడ్లమీదకి వచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గులాబీ పార్టీ, కాంగ్రెస్, కమలం పార్టీ నాయకులు కొన్ని ప్రాంతాలలో పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. పరస్పరం కొట్టుకున్నారు. బీసీ బంద్ కార్యక్రమాన్ని తమ రాజకీయ ఉనికి కోసం ఉపయోగించుకున్నారు.ఊరందరిది ఒక దారి అయితే.. తనది మరొక దారి అన్నట్టుగా.. బీసీ బంద్ కార్యక్రమంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత సరి కొత్త స్కెచ్ అమలు చేశారు. బీసీ బందులో జాగృతి కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. కేంద్రానికి, రాష్ట్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం కూడా చేశారు.జాగృతి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమంలో కవిత వేసిన మాస్టర్ ప్లాన్ వర్కౌట్ అయింది. ఎందుకంటే ఆ ఆందోళనలలో కల్వకుంట్ల కవిత పెద్ద కుమారుడు ఆదిత్య రావు పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని స్పష్టం చేయకముందే కొడుకును రంగంలోకి దించడం విశేషం. ఆదిత్య రావు విదేశాలలో చదువుకున్నాడు. ఇటీవల ఇండియాకు వచ్చాడు. ఆమధ్య కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్ళినప్పుడు కుటుంబానికి అండగా ఉన్నాడు. పలుమార్లు ఢిల్లీకి వెళ్లి తల్లిని పరామర్శించి వచ్చాడు. ఇప్పుడు ఏకంగా తల్లికి తోడుగా రోడ్డుమీదికి వచ్చాడు.

# తెలంగాణ రైజింగ్ – 2047 “ సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి:

### ప్రజలకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రైజింగ్ – 2047 “ సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్ – 2047 “ సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ – 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని తెలిపారు. www.telangana.gov.in /telanganarising అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను పొందుపరచాలని అన్నారు. శక్తివంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# “తెలంగాణ రైజింగ్ – 2047” సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి: జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రైజింగ్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని, అందువల్ల “తెలంగాణ రైజింగ్ – 2047” సిటిజన్ సర్వేలో అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు తమ విలువైన సూచనలు, అభిప్రాయాలను అందజేశారని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సిటిజన్ సర్వేను ప్రారంభించినట్లు ఆయన వివరించారు. గత వారం ప్రారంభమైన ఈ సర్వే ఈ నెల 25వ తేదీతో ముగుస్తుందని, జిల్లాలోని ప్రజలు www.telangana.gov.in/telanganarising వెబ్‌సైట్ ద్వారా తమ అమూల్యమైన సలహాలు, సూచనలను నమోదు చేయాలని ఆయన సూచించారు. శక్తివంతమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం జిల్లా కలెక్టర్.

### విధి నిర్వహణలో అసువులు బాసిన ప్రతి పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి జిల్లా ఎస్పీ



జిల్లాలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ప్రాంగణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణలో, దేశ సరిహద్దుల రక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, ప్రజాప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. ప్రభాకర్ రావు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీ గోడం నాగేశ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు.

తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అమరవీరుల ముఖ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఈ స్తూపం ప్రత్యేక గుర్తింపు పొందింది. కార్యక్రమం ప్రారంభంలో ఉన్నతాధికారులు స్తూపం వద్ద జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు శస్త్రసల్యూట్‌తో అమరవీరులకు గౌరవ వందనం సమర్పించారు. శోక శస్త్ర ద్వారా సలామి ఇచ్చి, రెండు నిమిషాల మౌనం పాటించి అమరవీరుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థించారు.


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ కుటుంబాలను పక్కన పెట్టి ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం పోలీసులు మాత్రమే చేయగలరని తెలిపారు. వారి సేవలు నిస్వార్థమైనవి, త్యాగపూరితమైనవని అన్నారు. ప్రతి ఒక్కరు పోలీసు వ్యవస్థకు సహకరించి నేర నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలను సమాజంలో గౌరవప్రద స్థానాలకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లా యంత్రాంగం తరఫున ఎలాంటి సహాయ సహకారాలైనా అందిస్తామని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడక్ సమీపంలోని హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో చైనీయుల దాడిలో పదిమంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారని, ఆ సంఘటనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అక్టోబర్ 21న అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 191 మంది పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించామని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో నక్సలైట్ వ్యతిరేక పోరాటంలో 50 మంది పోలీసు సిబ్బంది త్యాగాలు చేశారని, వారి స్ఫూర్తితో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల భద్రత కోసం ముందుకు సాగుతోందని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు ఎలాంటి అవసరాలైనా పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, వారి త్యాగం దేశానికి శాశ్వత గౌరవం తీసుకొచ్చిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్. జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, హసీబుల్లా, కమతం ఇంద్రవర్ధన్, డీఎంహెచ్వో నరేంద్ర రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, ఆర్టీసీ ఆర్ఎం, రెండవ బెటాలియన్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి రోజే బుద్ధుడు విశృతంగా జ్ఞానబోధ చేశాడు

## బౌద్ధ దమ్మ దీపావళి పాలీ పదం




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** సిద్ధార్థుడు,బుద్ధుడైన తర్వాత, తన సొంత ఇంటికి వెళ్ళిన రోజు కార్తీక పౌర్ణమి రోజు, జ్ఞానాన్ని వెలుగును (ప్రసాదించే) వ్యక్తి వస్తున్నాడని, తన సొంత రాజ్య ప్రజలు దీపాలు పెట్టి స్వాగతం పలికిన రోజు, అందుకే ఆ రాజ్యం, బుద్ధుడు వచ్చిన రోజును, దీపాల వరుస పండుగ జరుపుకొని, రాజ్య ప్రజలందరూ బుద్ధుడు చెప్పిన జ్ఞానబోధ విని, బౌద్ధాన్ని స్వీకరించిన రోజు, చీకటి (అజ్ఞానం) నుండి వెలుగు (జ్ఞానం)కి మారిన రోజు, కార్తీక పౌర్ణమి రోజే బౌద్ధ దేశాలు, సైంటిఫిక్ బుద్ధ దేగ, జరుపుకుంటాయి, బౌద్ధంలో దుఃఖం అంటే, పేదరికం,అణచివేత, మూఢనమ్మకాలు, అజ్ఞానం నుండి విముక్తి చేయడం, అని అర్థం, ఈ దీపావళి,, (దీపావళి అనేది పాలీ భాష పదం,) ఈరోజే బుద్ధుడు జ్ఞానబోధ చేశాడు, భారత దేశ ప్రజలారా, మీలో చీకటిని (చెడును) మూఢ విశ్వాసాలను వదిలి, జ్ఞానం, (వెలుగు) వైపు, మీ జీవనాన్ని కొనసాగించండి.....

## వాలీబాల్ జట్టు విజేత ముద్దాయిపేట

## క్రీడాకారులను అభినందించిన ముద్దయిపేట గ్రామ ప్రజలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండలం ముద్దాయి పేట, గ్రామంలో ఉమ్మడి (పుల్కల్ - చౌటకూర్) మండల స్థాయి వాలీబాల్ పోటీలను, యంగర్స్ యూత్, ముద్దయిపేట వారి ఆధ్వర్యంలో, నిర్వహించారు, 12, జట్లు ఆడాయి, అందులో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు, ఫైనల్ మ్యాచ్ జరిగింది, ఫైనల్ మ్యాచ్లో ముద్దాయి పేట,మరియు అంగడిపేట, జట్లు తలపడ్డాయి, ఫైనల్ మ్యాచ్ లో అంగడిపేట, జట్టును , ముద్దాయిపేట జట్టు ఓడించింది, గెలిచిన ముద్దయిపేట జట్టుకు, నజరానా, కప్పు అందజేసిన, పుల్కల్ మండలం బారాసా అధ్యక్షుడు ముద్దాయిపేట మాజీ సర్పంచ్, మాచర్ల విజయకుమార్, ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ, గెలిచిన ముద్దాయిపేట, జట్టుకు, ముందుగా అయినా శుభాకాంక్షలు తెలియజేశారు, ముద్దాయి పేట, గ్రామం వాలీబాల్ జట్టు ఎక్కడ ఆడితే అక్కడ విజేతగా నిలుస్తుందని, ఇలాగే మరెన్నో విజయాలు సాధించాలని, అన్నారు, వాలీబాల్ జట్టు క్రీడాకారులు, అరవిందు, విజయ్, సౌజన్, సంగమేశ్వర్, స్వరూప్, కృష్ణ,లను గ్రామ యువకులు దుర్గేష్, దత్తాత్రేయ,మల్లేశం, బిక్షపతి, వీరేశం, మన్మధ నరహరి, విశ్వనాథం, అంజయ్య, సత్యనారాయణ, మరియు గ్రామస్తులు అభినందించారు.....

## శృంగేరి పీఠాధిపతి ధర్మ విజయ యాత్రను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణలో ప్రాచీన, పావన పుణ్యక్షేత్రమైన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో అక్టోబర్ 19,20 తేదీలలో శృంగేరి శారద పిఠాధిపతి జగద్గురులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ మహాస్వామి ధర్మ విజయ యాత్ర మహోత్సవంగా, అఖండ భక్తిశ్రద్ధల మధ్య వైభవోపేతంగా నిర్వహించబడిందని, ఈ సందర్భంగా జరిగిన శోభాయాత్ర, చంద్రమౌళీశ్వర పూజా కార్యక్రమం మరియు స్వామివారి అనుగ్రహ భాషణం భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయని, మహాస్వామి దివ్యసాన్నిధ్యంలో క్షేత్రం మరింత పవిత్రతను సంతరించుకుందని, ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన భక్తజన సమూహానికి, ప్రభుత్వాధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఆధ్యాత్మికవేత్తలకు, విద్యావేత్తలకు, అన్ని వర్గాల ప్రజలకు, దేవస్థాన సిబ్బందికి మరియు బ్రాహ్మణోత్తములకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

అదేవిధంగా స్వామి దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి అనేక మూల్యవంతమైన సూచనలను, సలహాలు అందజేసి, అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా కొనసాగించాలని ఆదేశాలు ఇచ్చారని, స్వామి ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బి అధికారులు, ఆలయ ఉద్యోగులు, మరియు సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి.

## జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.

### పోలీస్ అమరుల త్యాగాన్నిస్మరిస్తూ నివాళులు, అమరుల కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ పరామర్శ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం), అక్టోబర్ 21** పోలీసుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో గల అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) ను ఘనంగా నిర్వహించి, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించిన ఎస్పి.

అనంతరం సాయుధ పోలీస్ లు "శోక్ శాస్త్" చేసి మరణించిన పోలీస్ అమరవీరులకు పోలీస్ అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటివరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 192 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని ఎస్పీ తెలిపారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యలు భాగంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవలసిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని, దేశ సరిహద్దుల్లోని ఆక్సయి చిన్ ప్రాంతంలో పహారకాస్తున్న పదిమంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959 సంవత్సరంలో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హత మార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21వ తేదీని పోలీసుల అమరవీరుల దినముగా జరుపుకోవడం జరుగుతుంది అని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జఠలమైన సవాళ్లు ఎదురవుతున్న వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

ఇట్టి కార్యక్రమానికి హాజరైన పోలీస్ అమరవీరుల కుటుంబాల సభ్యులతో ఎస్పీ మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని , అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందించడం జరిగింది.

పోలీస్ అమరులను స్మరిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నుండి ఈ నెల 31 వ తేదీ వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, క్యాండిల్ ర్యాలీ, 2 కే రన్ , ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో ఫోటోలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు వెంకటేశ్వర్లు, వీరప్రసాద్, శ్రీనివాస్, మొగిలి, శ్రీనివాస్, నటేష్, ఆర్ ఐ రమేష్, యాదగిరి, ఎస్సైలు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడ టు అరుణాచల గిరి ప్రదక్షణకు స్పెషల్ బస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల గిరి ప్రదక్షణ చేయాలనుకున్న భక్తులకు, కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5వ తేదీన అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడపాలని టిజిఎస్ ఆర్టీసీ వేములవాడ డిపో మరియు కరీంనగర్ నుండి నడపాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది.

ఈ బస్సు నవంబర్ మూడవ తేదీ సోమవారం సాయంత్రం వేములవాడ బస్టాండ్ నుండి బయలుదేరి కరీంనగర్ కు చేరి అక్కడ నుండి హైదరాబాద్ మీదుగా అరుణాచలం చేరుకుంటుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాణిపాకం లోని శ్రీ విఘ్నేశ్వరుని దర్శనం మరియు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం నవంబర్ 4వ తేదీ రాత్రి అరుణాచలం చేరుకుంటుంది. అరుణాచలేశ్వర స్వామి గిరిప్రదక్షిణ పూర్తయిన తర్వాత నవంబర్ 5వ తేదీ సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి నవంబర్ ఆరవ తేదీ ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం సన్నిధికి వెళుతుంది. అక్కడ దర్శనానంతరం కరీంనగర్ కు అదే రోజు సాయంత్రం చేరుకుంటుంది. తర్వాత కరీంనగర్ నుండి వేములవాడకు చేరుకుంటుంది. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీ లాగా టీజీఎస్ఆర్టిసి అందిస్తుంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి రూపాయలు 4,700/బిసంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు, బార్డర్ టాక్సు,మరియు టోల్ ట్యాక్స్ లు కలుపుకొని నాలుగు దేవస్థానములు కలుపుకొని టూర్ ప్యాకేజీగా అందిస్తుంది. పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షణకు భక్తులు రద్దీ దృష్ట్యా వేములవాడ మరియు కరీంనగర్ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజీఎస్ ఆర్టీసీ ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలని వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ కోరినారు. వేములవాడ కరీంనగర్ సిరిసిల్ల మరి చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని బస్టాండ్ తో పాటు సమీప టిజిఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోను టికెట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ టూర్ ప్యాకేజీ కి సంబంధించిన పూర్తి సమాచారం కోసం 9959225926,7382851826,9440521412. సెల్ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

## మల్లారెడ్డిని మించిపోయిన కోడలు

హైదరాబాద్, అక్టోబరు 21, వెనుకటి కాలంలో రాజకీయ నాయకుల వారసులు అంతగా కనిపించేవారు కాదు. ఒక నాయకుడు తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా ముగిస్తే వారసులు తెర పైకి వచ్చేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారి పోయింది. రాజకీయ నాయకులు రాజకీయాన్ని ఒక వారసత్వ వ్యవస్థగా మార్చుతున్నారు. దీంతో నాయకులు ఉండగానే.. వారి వారసులు తెరపైకి వస్తున్నారు. రాజకీయాలను చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో కుటుంబ పార్టీలు అధికంగా ఉండడం వల్ల రాజకీయం అనేది వారసత్వంగా మారిపోయింది. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీలో కూడా కుటుంబ వ్యవస్థ కొనసాగుతూ విశేషం.తెలుగు నాట కుటుంబ పార్టీలు అధికంగా ఉన్నాయని చెప్పుకున్నాం కదా.. ఆ కుటుంబ పార్టీలలో తామరతంపరగా నాయకులు వస్తూనే ఉన్నారు. కొంతమంది రాజకీయాలలో ఉండగానే.. మిగతా వారు తమ బెర్త్ కన్ఫాం చేసుకుంటున్నారు. అంతేకాదు రకరకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు ఆ పని మాజీ మంత్రి మల్లా రెడ్డి కోడలు ప్రీతి రెడ్డి చేస్తున్నారు.ప్రీతి రెడ్డి ఉన్నత విద్యా వంతురాలు. మల్లా రెడ్డి ఏర్పాటుచేసిన విద్యాసంస్థలను ఆమె పర్యవేక్షిస్తున్నారు.. విద్యా సంస్థలను పర్య వేక్షిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమె యాక్టివ్ గా ఉంటారు. తనకు సంబంధించిన అన్ని విషయాలను అందులో పంచుకుంటారు. తాజాగా ప్రీతి రెడ్డి కి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఆ వీడియోలో ప్రీతి రెడ్డి తన స్థాయిని మర్చి పోయారు. సరదాగా నృత్యాలు చేశారు. మల్లా రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులతో ఉత్సాహంగా డ్యాన్సులు వేశారు. ఆమె డాన్సులు వేస్తున్న దృశ్యాలను మల్లా రెడ్డి ఆసక్తిగా గమనించారు. తన కోడలు తనను మించిపోయిందని ముసి ముసి నవ్వులు నవ్వారు.ప్రీతి రెడ్డి కేవలం విద్యాసంస్థల పర్యవేక్షకురాలు మాత్రమే కాదు? సామాజిక మాధ్యమాలలో చురుకుగా ఉంటారు. అంతకుమించి రాజకీయాలలో కూడా ప్రవేశించేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఆ మధ్య ఆమె భారతీయ జనతా పార్టీ లో చేరుతారని ప్రచారం జరిగింది. అంతే కాదు బోనాల పండగ సందర్భంగా ఆమె పేరుతో ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటయ్యాయి..ఓ కార్య కర్త ఇంటికి ఆమె భోజనానికి వెళ్ళారు. ఆ సమయంలో బండి సంజయ్ కూడా అక్కడికి వచ్చారని ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ తర్వాత ఆమె బీజేపీ లో చేరతారని ప్రచారం జరిగినప్పటికీ..అది ప్రచారం మాదిరిగానే మిగిలి పోయింది.

# ఖైరతాబాద్ నియోజకవర్గం ఇబ్రహీం నగర్ లోని బస్తీ దవాఖాన కు పరిశీలించిన కేటీఆర్



**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** బస్తీ దవఖానను సందర్శించి పేషెంట్ ల సమస్యలపై ఆరా తీసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి తాటికొండ రాజయ్య,స్థానిక కార్పొరేటర్,బిఆర్ఎస్ నేతలు

గతంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయడం జరిగింది.

వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తేవడం జరిగింది.

జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టారు, బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేశారు.

అందులో భాగంగానే ఈరోజు మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బస్తీ దవాఖానాలను పరిశీలించారు.

నాలుగు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు.

బస్తీ దవాఖానాలలో 108 రకాల మందులు అందుబాటులో ఉండాలి, కానీ ప్రభుత్వం సరిగ్గా పట్టించుకోవడం లేదు.

తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవలు కూడా కాంగ్రెస్ పాలనలో పడకేశాయి.

గత ప్రభుత్వం కేసీఆర్ గారి ఆధ్వర్యంలో పేదల కోసం నాలుగు 'టీమ్స్' (TIMS వెయ్యి పడకల ఆసుపత్రులను ప్రారంభించింది.

2000 పడకలతో నిమ్స్ (NIMS) విస్తరణను ప్రారంభించాం.

90 శాతం పనులను మా ప్రభుత్వమే పూర్తి చేసింది, కానీ ఈ ప్రభుత్వం 10 శాతం పనులు కూడా పూర్తి చేయడం లేదు.

ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉందో దీనితో అర్థమవుతుంది.

హైదరాబాద్ నగరంలో కనీసం పారిశుధ్య నిర్వహణ కూడా చేయడం లేదు.

కనీసం హైదరాబాద్ నగరంలో చెత్త ఎత్తేవారు దిక్కు లేకుండా పోయారు.

దీంతో దోమల బెడద పెరిగి, ప్రజలు తీవ్రమైన విష జ్వరాలకు గురవుతున్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 'దున్నపోతు ప్రభుత్వాన్ని' నిద్ర నుంచి మేల్కొల్పాలి. వెంటనే బస్తీ దవాఖానాలతో పాటు పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించాలి.

మేము 450 బస్తీ దవాఖానాలను పెట్టాము, కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మరో 450 దవాఖానాలు పెట్టాలి.

టీమ్స్ ఆసుపత్రులను వెంటనే పూర్తి చేసి, ప్రజల వినియోగంలోకి తీసుకురావాలి.

లేకుంటే త్వరలో టీమ్స్ ఆసుపత్రుల వద్ద ధర్నా చేస్తాం.

గతంలో మా పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు, మాజీ వైద్యశాఖ మంత్రి రాజయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఆరోగ్య స్థితిగతులపై ఒక నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందిస్తాము.

అంగన్‌వాడీలు కూడా ఇబ్బందులు పడుతున్నారు... వారికి కూడా పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి... ఇచ్చిన హామీ ప్రకారం జీతాలు పెంచాలి.

దానం నాగేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై కేటీఆర్ విమర్శలు

దానం నాగేందర్ మా పార్టీ (BRS) ఎమ్మెల్యే అయినప్పటికీ, ఆయన పేరు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఎలా వచ్చింది?

ఆయన ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీలో చేరారు అనే విషయం ప్రజలందరికీ తెలుసు.

ఎమ్మెల్యేల చేరికల విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి నీతి లేదు.

కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలకు, తాము ఏ పార్టీలో చేరామో కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉంది.

అది ఏ.ఐ.సి.సి. కాదు, అది 'ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ'

అవినీతి కరప్ట్ కాంగ్రెస్ పార్టీకి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నాయకులుగా ఉన్నారు.

మా పార్టీ ఎమ్మెల్యేలు చేరలేదని చెప్తూనే, సిగ్గు లేకుండా మా పార్టీ ఎమ్మెల్యే పేరును స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఏ.ఐ.సి.సి. చేర్చింది

# బీజేపీ మైనార్టీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ BRSలో చేరిక



భారతీయ జనతా పార్టీ (BJP) మైనార్టీ మోర్చా సోషల్ మీడియా విభాగం మహిళా కన్వీనర్ అయిన రిదా ఖుద్దూస్ , ఈ రోజు భారత రాష్ట్ర సమితి లో చేరారు. మైనార్టీ మోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్ మహ్మద్ బిన్ అలీ అల్ గుత్మి కూడా ఆమెతో పాటు BRS లో చేరారు

BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) రిదా ఖుద్దూస్‌కు, మహ్మద్ బిన్ అలీ అల్ గుత్మికి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీలో చేరిన అనంతరం రిదా ఖుద్దూస్ మాట్లాడుతూ... గత BRS ప్రభుత్వం మైనార్టీల కోసం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి





కార్యక్రమాలు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పూర్తిగా ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మైనార్టీ సమాజం అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. మరోసారి కె.సి.ఆర్. గారి నాయకత్వంలో BRS పార్టీ అధికారంలోకి వస్తేనే మైనార్టీలకు నిజమైన అభివృద్ధి జరుగుతుందనే ఏకైక లక్ష్యంతో తాను పార్టీలో చేరుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు.మైనార్టీల అభివృద్ధి లక్ష్యంగా పని చేయడానికి BRSలో చేరిన రిదా ఖుద్దూస్, మహ్మద్ బిన్ అలీ అల్ గుత్మిలకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కె.పి. వివేకానంద గౌడ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

# కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది.

## శేర్లింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానను సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు.



**శేర్లింగంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ

బస్తీలో ఉండే ప్రజలను సుస్తీ చేసి నయం చేసే విధంగా కేసీఆర్ గారు పనిచేసిన బస్తీ దవాఖానలు.

బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖానలను కేసీఆర్ ప్రారంభించారు

రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే హైదరాబాదులో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశాం.

బీఆర్ఎస్ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళం.

130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్లకే రిపోర్టులు పంపించే వాళ్ళం.

కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది.

ఆరు నెలల నుండి జీతం రావడం లేదు. స్టాఫ్ నర్స్ దేవమ్మకు ఐదు నెలల నుండి జీతం రాలేదు అన్నది.

సపోర్టింగ్ స్టాఫ్ ని అడుగుతే ఆరు నెలల నుంచి జీతం రాలేదు అని అన్నది.

బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి.

చెప్పడమేమో ఒకటో తారీకు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతం లేదు.

కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి 40 రకాల మందులు సప్లై లేదు అని చెప్పారు.

పేషెంట్లను మాట్లాడితే కొన్ని మందులు ఇస్తున్నారు కొన్ని మందులు బయట కొనుక్కోవాలని చెప్తున్నారు అని అంటున్నారు.

టెస్టులలో బి12 d 3 టెస్టులకు రీ ఏజెంట్లు సప్లై లేకపోవడం వల్ల అన్ని రకాల టెస్టులు జరగడం లేదు.

బస్తీ దవాఖనలో మందులు సరఫరా చేసే తెలివి ప్రభుత్వానికి లేదు.

ప్రభుత్వ సిబ్బందికి జీతాలు వస్తున్నాయా లేదా అనే రివ్యూ చేసే తెలివి రేవంత్ రెడ్డి కి లేదా.

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 108 సర్వీస్ సకాలంలో రాకపోవడం వల్ల, వైద్యం అందకపోవడం వల్ల మనిషి ప్రాణం పోయింది.

ముఖ్యమంత్రి తన గురించి ఆలోచించుకుంటాడు



తప్ప ప్రజల గురించి ఆలోచించడు.

హాస్పిటల్లో కేసీఆర్ కిట్టు ఇవ్వకపోవడం వల్ల 20% డెలివరీలు ప్రైవేటు ఆసుపత్రికి బదిలీ అయ్యాయి.

కేసీఆర్ మీద కోపంతో పథకాలను బంద్ చేస్తే పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ఎంతసేపు మద్యం దుకాణాలు పెంచుదామా, సారా ఎట్లా అమ్ముదామా, పైసలు ఎట్ల సంపాదిద్దామా, అని తప్ప వేరే ఆలోచన లేదు రేవంత్ రెడ్డికి.

వైన్ షాపుల టెండర్లకు రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు.

జనం తాగాలే ఊగాలే రేవంత్ రెడ్డి కిట్టి నిండాలి.

ఒకనాడు అయినా ప్రజా ఆరోగ్య వ్యవస్థ పై రివ్యూ చేసావా రేవంత్ రెడ్డి.

కెసిఆర్ పాలనలో 15 ఆర్థిక సంఘం బస్తీ దవాఖానలను ప్రశంసించింది.

కాంగ్రెస్ పాలనలో బస్తీ ప్రజల కూడా ప్రశంసించడం లేదు.

ఈ బస్తి దవాఖానకు కరెంటు సరఫరా లేదు దొంగ కరెంటు వేసుకున్నారు.

కనీసం బస్తీ దావాఖానలలో బీపీ మీటర్లు పనిచేయటం లేదు.

ప్రవేట్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోతే సేవలు నిలిపివేస్తామని హెచ్చరించాయి.

కెసిఆర్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద ?7,000 కోట్ల చెల్లింపులు చేసింది.

3000 కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద అందించింది కెసిఆర్ ప్రభుత్వం.

ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పనిచేయడం లేదు.

ఉద్యోగులకు వారి కుటుంబాలకు, జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఆరోగ్య సేవలు ఈ ప్రభుత్వం అందించడం లేదు.

రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో ఒక్క రూపాయి కూడా ఈ హెచ్.ఎస్ జ.హెచ్.ఎస్ కు విడుదల చేయలేదు.

నగరానికి నాలుగు దిక్కుల్లో నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం ప్రారంభిస్తే రెండు సంవత్సరాల నుంచి పనులు జరగడం లేదు.

బస్తీ దవాఖనలో డాక్టర్లకు, సిబ్బంది ఆరు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే వారి జీతాతాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

బస్తీ దావఖానాలో 110 రకాల మందులు అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

134 రకాల వైద్య పరీక్షలు బస్తీ దవాఖనలో పూర్తిగా ఉచితంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని సిబ్బంది మానేశారు.

తక్షణమే ఖాళీలను నింపాలని డిమాండ్ చేస్తున్నాం.

జూబ్లీహిల్స్ ప్రజలు హైదరాబాద్ ప్రజలు గమనించాలి.

జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్కు ఓటేస్తే బస్తి దవాఖానలలో మందులు లేకున్నా, డాక్టర్లు లేకున్నా, వైద్య పరీక్షలు లేకున్నా నాకే ఓటేసారు అనుకుంటాడు. ప్రభుత్వ వైఫల్యాలని ఎత్తిచూపాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలి.

జూబ్లీహిల్స్ లో ఉండే మీ బంధుమిత్రులకు కాంగ్రెస్ నిర్లక్ష్యం గురించి చెప్పండి.

సీఎం తన కిట్టీ నిండుతోందా లేదా ఆలోచిస్తున్నారు తప్ప పేదల కుపయోగపడే కేసీఆర్ కిట్ల గురించి ఆయనకు ఎందుకు ?

రేవంత్ రెడ్డి సర్కార్ కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించాలి

# ఎంపీ వద్దిరాజు కార్యకర్తలకు మార్గనిర్దేశనం





జూబ్లీహిల్స్ అసెంబ్లీకి జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ఘన విజయం చేకూర్చేందుకు మనమందరం మరింత చురుగ్గా ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కార్యకర్తలకు పిలుపునిచ్చారు.యూసఫ్ గూడలో మంగళవారం ఆయన బస్తీ దవాఖానను సందర్శించిన తర్వాత ప్రగతినగర్ లో ముఖ్య కార్యకర్తలతో కొద్దిసేపు సమావేశమయ్యారు.ప్రతి ఇంటికి వెళ్లి ఏ ఒక్క ఓటరును కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో జరిగిన అభివృద్ధిని, రేవంత్ రెడ్డిలో నెలకొన్న దారుణ పరిస్థితులను వివరించాల్సిందిగా ఎంపీ రవిచంద్ర వారికి మార్గనిర్దేశనం చేశారు.పార్టీ కోసం,మన అభ్యర్థి విజయం కోసం కష్టించి పని చేసే వారిని అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందని చెప్పారు. పార్టీ నాయకుడు నవీన్ పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర, సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్, పర్వతం సతీష్,కోట్ల వినోద్, పవన్ రెడ్డిలు ఆయన చేత కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు ఫయీమ్, ప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల కోసం పరిశీలకులను నియమించిన భారత ఎన్నికల సంఘం

**Election observers deployed by ECI for the bye Election 61-Jubilee Hills Constituency**

| Sl.No. | Name of the Observer | Designation | Local Contact No. | Liaison Officer | Mobile No. |
|---|---|---|---|---|---|
| 1 | Sri.Ranjit Kumar Singh, IAS | General Observer | 9247505728 | Sri.Zeeshan, ACP | 9581152167 |
| 2 | Sri.Om Prakash Tripathy, IPS | Police Observer | 9247505729 | Sri.Mohd Azam, AEE | 7331170021 |
| | | | | Sri.Seenaiah, S.I. | 8712660867 |
| 3 | Sri.Sanjiv Kumar Lal, IRS | Expenditure Observer | 9247505727 | Sri. Rakesh, D.EE. | 9704404924 |





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, అక్టోబర్ 21, 2025:జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక నిర్వహణను నిస్పాక్షికంగా, పారదర్శకంగా, శాంతియుతంగా జరపడానికి భారత ఎన్నికల సంఘం ముగ్గురు సీనియర్ అధికారులను పరిశీలకులుగా నియమించింది.

ఉప ఎన్నిక సాధారణ పరిశీలకులుగా IAS అధికారి రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకులుగా IPS అధికారి ఓం ప్రకాశ్ త్రిపాఠి, వ్యయ పరిశీలకులుగా IRS అధికారి సంజీవ్ కుమార్ లాల్ లను నియమించింది.

ఈ అధికారులు ఎన్నికల ప్రక్రియలో సాధారణ పర్యవేక్షణ, శాంతి భద్రతల పర్యవేక్షణ, పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల పర్యవేక్షణ వంటి అంశాలను పరిశీలకులు పర్యవేక్షిస్తారు.

ఈ పరిశీలకులు ఎన్నికల నిబంధనల అమలు, శాంతి భద్రతలు, ఎన్నికల ఖర్చు పర్యవేక్షణ వంటి అంశాలను దగ్గరగా పర్యవేక్షిస్తారు.

ఎన్నిక పూర్తి అయ్యేవరకూ వీరు అందుబాటులో ఉంటారు. ఎన్నికలకు సంబంధించి ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన లు,శాంతి భద్రతలు, వ్యయాలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులుంటే పరిశీలకులకు తెలియజేయవచ్చు.

## "పత్రికల్లో " ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

### ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుంచే రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

### జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



హైదరాబాద్, అక్టోబర్ 21, 2025:జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక సందర్భంగా పోలింగ్ రోజు , పోలింగ్ ముందురోజు పత్రికల్లో రాజకీయ ప్రకటనలు ప్రచురించాలంటే తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ నవంబర్ 11, 2025 న జరగనుందని ఆయన చెప్పారు.

రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, మీడియా సంస్థలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసే తప్పుడు, మభ్యపెట్టే లేదా నిర్ధారణ లేని ప్రకటనలను నిరోధించడమే ఈ నిబంధన ఉద్దేశమని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ప్రకటనలను ప్రచురించే ముందు కనీసం రెండు రోజుల ముందుగానే ఎంసీఎంసీకి దరఖాస్తు చేయాలని, తద్వారా సమీక్షకు తగిన సమయం లభిస్తుందని వివరించారు.

ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండే %ఎఔఎఔ% అనుమతి తీసుకోవలసి ఉంటుందన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఇప్పటికే అమల్లో ఉందని, ప్రచారం, వ్యయం, ప్రకటనల విషయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, ప్రశాంతంగా పోలింగ్ జరగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.

## గ్రూప్-1 ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే నాయిని..



**హనుమకొండ ప్రజాబలం ప్రతినిధి:** 21-10-2025 (మంగళవారం) ఇటీవల తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో హనుమకొండ జిల్లాకు గర్వకారణంగా నిలిచిన అభ్యర్థులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా గ్రూప్-1లో ప్రతిభను చాటిన శ్రీ బండారి అన్వేష్ (DSP), సంఘాల జశ్వంత్ రాజ్ (DSP), పోతరాజు పవన్ (మునిసిపల్ కమిషనర్) లను ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు

ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు చెందిన మేధావులు అత్యున్నత పోటీ పరీక్షల్లో విజయం సాధించడం గర్వకారణం.ఇది యువతకి స్ఫూర్తిదాయకం. భవిష్యత్ లో యువతి యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షలలో నియోజకవర్గం నుంచి విజయం సాధించాలని అభిలాషించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువతకు అవకాశాలు విస్తరిస్తున్నాయి. ఉద్యోగ నియామక పత్రాలను సీఎం చేతుల మీదుగా అందుకోవడం మరింత గౌరవమైన విషయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద ప్రజలకు న్యాయం అందేలా,సమాజ అభివృద్ధికి పాటు పడాలని ఆకాంక్షించారు.

## పోలీస్ స్మృతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన హనుమకొండ జిల్లా పోలీస్ విభాగం..

### పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని,నాగరాజు...



**హనుమకొండ ప్రజాబలం ప్రతినిధి:** అక్టోబర్ 21:హనుమకొండ జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో నేడు పోలీస్ స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు శ్రీమతి స్నేహ శబరీష్, శ్రీమతి సత్య శారద, వరంగల్ నగర కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్, ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరులైన పోలీస్ అధికారులకు నివాళులు అర్పించగా, అమరవీరుల కుటుంబాలను గౌరవిస్తూ వారికి బహుమతులు అందజేశారు.

అనంతరం పోలీస్ హెడ్క్వార్టర్ నుంచి అశోక జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యేలు, అధికారులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు E V శ్రీనివాస్ రావు,పోలీస్ ఉన్నతాధికారులు,అమరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25వ తేదీలోగా సిటిజన్ సర్వేలో పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 :** తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన సిటిజన్ సర్వే కార్యక్రమంలో ఈ నెల 25వ తేదీలోగా పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి,రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ - తెలంగాణ రైసింగ్ విజన్-2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు,ఎన్.ఆర్.ఐ.లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు,సూచనలు అందించాలని తెలిపారు.ఈ నెల 25వ తేదీ లోగా విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని, ఇందు కొరకు,www.telangana.gov.in/telanganarising వెబ్ సైట్ లో సందర్శించాలని తెలిపారు.

## హైదరాబాద్‌లో మారుతున్న ఐటీ స్వరూపం

హైదరాబాద్, అక్టోబరు 21, హైదరాబాద్‌లోని ఐటీ రంగంలో స్వర్ణయుగం ముగిసి, ఒత్తిడి పెరిగింది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, కృత్రిమ మేధస్సు రాకతో ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి ఏర్పడ్డాయి. టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా ఖర్చులను తగ్గించుకోవడానికి.. ఏఐ లో పెట్టుబడులు పెంచడానికి ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ పరిస్థితిలో నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోనిదే ఉద్యోగ భద్రత కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. హైదరాబాద్ నగరంలోని ఐటీ ఉద్యోగుల జీవితం ఒక సుస్థిర స్వర్ణయుగంలా ఉండేది. వారానికి ఐదు రోజులు మాత్రమే పని.. భారీ వేతనాలు.. తరచూ బోనస్‌లు, వేతన పెరుగుదల వంటి అద్భుత అవకాశాలు ఉండేవి. కంపెనీలు మారితే చాలు, జీతాలు ఆకాశాన్ని తాకేవి. వివాహ సంబంధాల కోసం ఐటీ ఉద్యోగుల వెనుక క్యూ కట్టేవారు. కానీ.. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది.మారుతున్న ఆర్థిక పరిస్థితులు , సాంకేతిక సేవలకు తగ్గిన గిరాకీ కారణంగా, హైదరాబాద్ ఐటీ పరిశ్రమ కూడా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి వంటి సవాళ్లు ఉద్యోగులలో భయాన్ని పెంచుతున్నాయి. కోర్ ఇంజనీరింగ్ విభాగాలలో డిమాండ్ తగ్గడంతో.. బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో సాఫ్ట్‌వేర్ రంగం వైపు మళ్లుతున్నారు. నైపుణ్యాలు లేకపోయినా, కోర్సులు చదివే వారి సంఖ్య పెరుగుతున్నా.. అందుకు తగ్గ ఉద్యోగాలు మార్కెట్‌లో లేకపోవడంతో హైదరాబాద్‌లో నిరుద్యోగం పెరిగి, యువతలో నిరాశ ఆవహిస్తోంది.సాంప్రదాయకంగా హైదరాబాద్ స్థిరమైన ఉద్యోగాలకు కేంద్రంగా ఉండేది. కానీ.. ప్రస్తుత అనిశ్చిత వాతావరణం ఉద్యోగుల భద్రతను ప్రశ్నిస్తుందనే చెప్పాలి. ఎంతో మంది బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు పెద్ద సవాలుగా కృత్రిమ మేధస్సు మారుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఏఐ రాకతో, మానవ శ్రమతో చేసే పనులు ఆటోమేషన్‌కు గురవుతున్నాయి. దీనివల్ల నైపుణ్యం లేనివారు.. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమను తాము అప్ డేట్ చేసుకోని ఎంతటి అనుభవం ఉన్న ఉద్యోగి అయినా ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతోంది.దేశంలోని అతిపెద్ద సాంకేతిక సంస్థల్లో ఒకటైన టీసీఎస్ సైతం, ఆటోమేషన్ యుగానికి మారలేని ఉద్యోగులను వెనక్కి పంపిస్తోంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు అయిన గూగుల్ వంటివి కూడా ఖర్చులు తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగించడం అనేది, తమ పెట్టుబడులను కృత్రిమ మేధస్సు వంటి అత్యంత కీలకంగా భావించే రంగాలకు తరలించడానికి చేపట్టిన వ్యూహాత్మక పునర్నిర్మాణంగా చెప్పుకోవచ్చు. డేటా విశ్లేషణ, పాత ప్లాట్‌ఫామ్ డిజైన్ వంటి సాంప్రదాయ ఉద్యోగాలు వేగంగా ఆటోమేషన్ అవుతున్నాయి. కాబట్టి.. ప్రస్తుతం ఉద్యోగులు నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com